రాయలసీమ అభివృద్ధి
అనంతపురం సభ
తీర్మానాలు

1-వ పేజీ

ఆంధ్రపత్రిక

పాకిస్థాన్ అభ్యుదయం
తూర్పు బెంగాల్
ప్రధాని ధర్మపన్నాలు

3-వ పేజీ

The Andhra Patrika, Madras. | Regd. No. M. 1118 Vol. 35 No. 217 WEDNESDAY 10th NOVEMBER 1948 వెల ఒక అణా | Founder: K. Nageswara Rao

"కామన్వెల్త్‌తో భారతదేశ సంబంధాల స్వరూపాన్ని పరిషత్తే నిర్ణయించాలి"

పాలం విమానాశ్రయంవద్ద శనివారం కామన్వెల్తు ప్రధానులసభకువెళ్ళి తిరిగివచ్చిన భారత ప్రధానామాత్యుడు పండిట్ నెహ్రూకు గవర్నర్ జనరల్ రాజగోపాలాచారి ఉపప్రధాని పటేల్, ఇతరమంత్రులు స్వాగతం చెప్పిరి.

లండన్‌లో తాను ఈ విషయంలో ఎలాంటి మాటా ఇచ్చిరాలేదని నెహ్రూ ప్రకటన

భాషారాష్ట్రాల, రాష్ట్రభాషలపై తర్జన భర్జనల కిది అదనుగాదని హెచ్చరిక

న్యూఢిల్లీ, నవంబరు 8: "కామన్వెల్తు రాజ్యాలతో భారతదేశం ఎలాంటి సంబంధాలు పెట్టుకోవాలి అనే విషయాన్ని నిర్ణయించవలసినది ఈ రాజ్యాంగపరిషత్తే. ఈ విషయమై లండన్‌లో జరిగిన సంప్రతింపులలో ప్రభుత్వం తరఫునగాని, పరిషత్తు తరఫునగాని ఎట్టి మాటా ఇచ్చి రాలేదు. భారతదేశం ప్రపంచ భవిష్యద్భాగ్యనిర్మాత. అట్టి భారతదేశప్రజల ప్రతినిధులమైన మనము నిర్వహించవలసిన బాధ్యతలు అత్యంత గురుతరమైనవి. మనము పరిష్కరించవలసిన ప్రధాన సమస్యలు, అవసరసమస్యలు అనేకమున్నవి. ముందు వాటి పరిష్కారంపై యావచ్ఛక్తిని కేంద్రీకరించాలి." అని భారతప్రధానామాత్యుడు పండిట్ నెహ్రూ స్వతంత్ర భారత రాజ్యాంగముసాయిదా చర్చలో ప్రమేయం కల్గించుకొని రాజ్యాంగపరిషత్తులో సభ్యుల హెచ్చరించెను.

పండిట్ నెహ్రూ దాదాపు 45 నిముషములు వివిధసమస్యల సమీక్షించుచు, లండన్‌లోనూ, పారిస్‌లోనూ తాను జరిపిన సంభాషణల వివరములను తెల్పుచూ ప్రసంగించెను. ప్రధానమైనవే అయినప్పటికి అంత అత్యవసరంగాని భాషారాష్ట్రాలు, రాష్ట్రభాష మొదలయిన ద్వితీయశ్రేణి సమస్యలపై తర్జనభర్జనల కిది సమయంగాదని హెచ్చరించిరి. రాజ్యాంగపరిషత్తు రెండేళ్లక్రితం చేసిన లక్ష్య తీర్మానం అలాగే ఉన్నదని పండిట్ నెహ్రూ స్పష్టంచేసెను. రాజ్యాంగమ్ము కాలావసరములకు లొంగునట్లుగా ఉండవలెనని సూచించిరి. సభ్యు లీవిషయములను మనస్సునం దుంచుకొని ముసాయిదాలోని వివిధ క్లాజులను పరిశీలింపవలసిందని విజ్ఞప్తిచేసిరి.

నేడు భారత రాజ్యాంగ పరిషత్తులో నూతన రాజ్యాంగ విధానపు ముసాయిదానుగూర్చి జరుగుచున్న చర్చలో ఇండియా ప్రధాని పండిత జవహర్‌లాలు నెహ్రూగారు పాల్గొని యీ క్రిందివిధిగా ఉపన్యసించిరి:—

మన రాజ్యాంగపరిషత్తు తలపెట్టిన ఈ దీర్ఘయాత్రలో మనమిప్పుడు కట్టకడపటి మకామునకు చేరినాము. రమారమి రెండుసంవత్సరములక్రిందట మనము యీసభామందిరములోనే సమావేశమైతిమి. అపుడు యీ రాజ్యాంగ పరిషత్తుయొక్క లక్ష్యములను ఉద్దేశములను నిర్వచించెడి తీర్మానమును ప్రతిపాదించుచు ఉపన్యసించెడి భాగ్యం నాకు లభించెను. ఆ తీర్మాన ప్రతిపాదనలో మనలక్ష్య నిర్వచనముకంటే హెచ్చు విషయములే కలవు. భారతజాతియొక్క సంకల్పబలమంతయును ఆలక్ష్యనిర్వచన తీర్మానములో యిమిడియున్నది. ఏజాతియొక్క సంకల్పబలముపైనను హెచ్చుస్థాయిలో ఎల్లకాలము ఉంచుటకు సాధ్యపడదు. కాని, ఆ ఉచ్చస్థాయిలోనే యీ రాజ్యాంగ విధానమును తయారుచేయుటకు పూనుకొనబడెను. అట్టి ఉచ్చస్థాయిలోనే యీ రాజ్యాంగ విధానమును మనమిప్పుడు పరిశీలించుటకు పూనుకొనవలెను. ఆనాటిలక్ష్య నిర్వచన తీర్మానమునకు మనము మరింత మెరుగుపెట్టి దానినిసంస్కరించవచ్చును. ఆ లక్ష్య నిర్వచన తీర్మానములో మన రాజ్యాంగవిధానములో ఉండవలసిన ప్రాతిపదిక అంశము లన్నియు క్రోడీకరింపబడెను. రాజ్యాంగ విధానము ఆనేది ఒక ప్రజానీకముయొక్క పరిపాలనకు కావలసిన న్యాయసమ్మతిమైన శాసన స్వరూపమై యున్నది. ఏ రాజ్యాంగ

5 వ పేజీ చూడుడు

సభ్యుల హర్షము

భాషారాష్ట్ర వాదుల నిరుత్సాహము

న్యూఢిల్లీ, నవంబరు 8: భారతదేశము నెదుర్కొనుచున్న వివిధ ప్రధాన సమస్యలపై ప్రధాని నెహ్రూ రాజ్యాంగపరిషత్తు సమావేశమున సుస్పష్టముగ, ఎట్టి దాపరికము లేకుండ చెప్పిన విషయములకు పరిషత్ సభ్యులు హృదయపూర్వకముగ హర్షించిరని యునైటెడ్ ప్రెస్ ప్రతినిధి వ్రాయుచున్నాడు.

బ్రిటిష్ కామన్వెల్తులో భారతదేశ భవిష్యత్ సంబంధమును ప్రస్తుతము అధికారమునందున్న ప్రభుత్వము నిర్ణయించదనీ, ప్రజా ప్రతినిధులైన రాజ్యాంగ పరిషత్ సభ్యులే నిర్ణయించగలరనీ ప్రధానామాత్యుడు చెప్పినందుకు సభ్యులలో అధిక సంఖ్యాకులు సంతృప్తి చెందిరి.

ప్రధాని నెహ్రూ ఉపన్యాసము భారతదేశము సర్వస్వతంత్ర రిపబ్లిక్ కాగలదను స్థిరమైనభావమును సభ్యులకు కలిగించినది.

భారత జాతీయభాష విషయమునను, భాషాప్రయుక్త రాష్ట్ర విభజన విషయమునను ప్రధానామాత్యుడు పలికిచ్చిన అభిప్రాయములు నిరుత్సాహ పరిచినట్లు ఒక సభ్యు డనెను.

గ్రీసు సమస్యపై సమితి రాజకీయసంఘంచర్చ

ఆస్ట్రేలియా ప్రతిపాదనకు గ్రీకు ప్రభుత్వవర్గాల క్రోధావేశం

పారిస్, నవంబర్ 8: గ్రీసు అంతర్యుద్ధంలో కమ్యూనిస్టు తిరుగుబాటు దారులకు యుగోస్లావియా, బల్గేరియా, ఆల్బేనియాలు సహాయంచేసి గ్రీసులో క్షోభ్యం కలిగించుచుంటున్నందుకు వాటిని సమితి నిరసించవలసినదని బ్రిటన్, అమెరికా, ఫ్రాన్సు, చైనాలు చేసిన ప్రతిపాదనపై నేడు సమితి రాజకీయ సంఘంలో చర్చించబడినది. ఈ దేశాలు గ్రీసులో క్షోభ్యం కలిగించుకొంటున్నట్లు, సమితి బాల్కన్ విచారణసంఘం సమర్పించిన నివేదికను పశ్చిమరాజ్యాలు తమ ప్రతిపాదనకు ఆధారంగా తీసుకున్నవి.

ఈ ప్రతిపాదనపై వోటు తీసుకొనుప్రయత్నాలను "సోవియట్‌రష్యా, తూర్పుయూరపు దేశాలు చాల పట్టుదలతో ఆటంక పరచటంవల్ల, ప్రతిపాదనలోని 12 అంశాలలోనూ 6 అంశాల మీదనే ఈవేళ వోటింగు జరిగినది. 7 గంటలు చర్చించిన మీదట ప్రతిపాదనలోని మొదటి రెండు పేరాలు ఆమోదించిన మీదట చర్చ వాయిదా పడినది.

యుగోస్లోవియాపై అభిశంసన

యుగోస్లోవియా ఇదేవిధంగా గ్రీసులో క్షోభ్యం కలిగించు చుంటూ ఉంటే ఆదేశాన్ని ఐక్యరాజ్య సమితినుండి బహిష్కరించవలెనని డామినికన్ రిపబ్లిక్ ఒక సవరణను ప్రతిపాదించినది.

ఆస్ట్రేలియాపై గ్రీకు ప్రభుత్వవాదుల క్రోధావేశం

ఏథెన్సు, నవంబర్ 8: గ్రీసు అంతర్యుద్ధ సమస్యను పరిష్కరించుటకై బాల్కను రాజ్యాలమధ్య సామరస్యం కుదుర్చుటకై రాజకీయ సంఘం ప్రయత్నించవలెనని ఆస్ట్రేలియా ఒక ప్రతిపాదన చేసిఉన్నది. ఈప్రతిపాదనను సమర్థిస్తూసమితి అధ్యక్షుడు డా॥ ఇవాట్ మధ్యవర్తిత్వం వహించవలసినదని గ్రీసుపార్లమెంటు లిబరల్ సభ్యుడు కోరజానిస్, మరి 9 మంది డా॥ ఇవాట్‌కు సందేశములు పంపిరి. ఈ విధముగా సందేశమును పంపినందుకై కోరజానిస్ ఈ వేళ పార్లమెంటు సమావేశంలో 'ద్రోహి' అని నిందించబడి వెడలగొట్టబడెను. ఇతని సభ్యత్వము కూడా రద్దుచేయబడవచ్చునని అభిజ్ఞవర్గాలవలన తెలుస్తున్నది. ఆస్ట్రేలియా ప్రపాదన పట్ల గ్రీకు ప్రభుత్వ వర్గాలకు కలిగిన తీవ్రక్రోధావేశాన్ని ఈ సంఘటన తెలియ జేస్తున్నదని అభిజ్ఞవర్గాలు అంటున్నారు.

"కమ్యూనిస్టులను రూపుమాపే వరకూ యుద్ధం సాగింపవలసిందే"

జెహాల్ రాజధాని నుండి చైనాప్రభుత్వ సేనల ఖాళీ

దక్షిణదిశగా ప్రయాణము

షాంఘై, నవంబరు 8: జెహాల్ రాష్ట్ర రాజధాని చెంగ్డే నగరము నుండి చైనా ప్రభుత్వసేనలు ఉపసంహరణప్రారంభించినట్లు టీంట్సిన్ పట్టణమునుండి ఇక్కడికి చేరిన వార్తలు తెలుపుచున్నవి. ఉత్తర చైనాలో తీవ్ర ప్రతిఘటన సాగించుటకు తగిన కట్టుదిట్టములు చేయుచున్న ప్రభుత్వ సేనాని జనరల్ ఫుట్సొఇ సేనలను చేరుటే జెహాల్‌నుండి తరలివచ్చుచున్న ప్రభుత్వ సేనల లక్ష్యమనికూడ తెలియుచున్నది.

దక్షిణదిశనవున్న పీపింగ్ నగరమునకు వచ్చుచున్న శరణార్థుల బాదులతో చెంగ్డే సమీప రస్తాలన్నియు కిటకిట లాడుచున్నవి. కమ్యూనిస్టుమూకలు ఎప్పుడు తమపైబడునో అను భీతిచే వీరు పలాయనమవుచున్నారు.

రాజీసూచనలను ఖండిస్తూ, దీర్ఘయుద్ధానికి సన్నద్ధంకమ్మని చాంగ్ విజ్ఞప్తి

నాన్‌కింగ్‌కు 39 మైళ్లలో కమ్యూనిస్టు సేనలు

నాంకింగ్, నవంబరు 8: కమ్యూనిస్టులతో రాజీయత్నాలు చేయుటలేదని ప్రకటించుచూ, చీనాలో కమ్యూనిస్టులను పూర్తిగా అంతమొనరించువరకూ దీర్ఘ సంగ్రామం జరుపుటకు సిద్ధపడుచున్నట్లు జనరలిస్సిమో చాంగ్ కై షేక్ నేడు కొమింటాంగ్ కేంద్రరాజకీయ సంఘసమావేశంలో ఉపన్యసించుచూ చెప్పినాడు. అయితే కమ్యూనిస్టులను నిర్మూలించుటకు ఎనిమిది సంవత్సరాలు పట్టవచ్చునని చాంగ్ కై షేక్ కేంద్రరాజకీయ సంఘమును హెచ్చరించినాడు.

యుద్ధనిర్వహణ ప్రధానలక్ష్యంగా పెట్టుకొని వాంగ్ వెన్‌హో మంత్రివర్గం స్థానే ఒక నూతనమంత్రివర్గం నెలకొల్పబడునని నాంకింగ్ అధికారవర్గములవారు తెలుపుచున్నారు.

కమ్యూనిస్టు బలాలు నేడు నాంకింగ్‌కు వాయవ్యదిశగా 40 మైళ్ళ దూరంలో బాంగ్‌పోలింగ్ వద్ద ఒక రైలుపై దాడిచేసినవి. ప్రభుత్వసైన్యాలు నాంకింగ్ పట్టణాన్ని కాపాడుటకు తీవ్రసన్నాహాలు చేస్తున్నవి.

మంచూరియా నష్టఫలితంగా పరిస్థితిని పరిశీలించి ప్రభుత్వ విధానాలను సంస్కరించు నుద్దేశముతో కొమింటాంగ్ కేంద్ర రాజకీయ సంఘం నేడు సమావేశమైనప్పుడు జనరలిస్సిమో చాంగ్ కై షేక్ ఉపన్యసించుచూ కమ్యూనిస్టులతో రాజీకి అంగీకరించుటలేదనీ, తుదివరకూ పోరాడ నిశ్చయించినాడనీ ప్రకటించినాడు, మంచూరియా నష్టము హృదయ విదారకముగానున్నప్పటికీ, మిలిటరీ వ్యయములో అధికభారము వదలిపోయినదని చాంగ్ కై షేక్ తన ఉపన్యాసములో చెప్పెను. చీనా నాయకులలో కొందరు రాజీకి యత్నించుచున్నందుకు ఆశ్చర్యమును ప్రకటించుచూ, రాజీయత్నములు చేయువారు శత్రుపక్షమునే రాజీకి రావలసి యుండునుగాని, తాను రాజీకి అంగీకరింపజాలనని అతడు చెప్పెను. రాజీ అవకాశమునుగురించి చీనాప్రభుత్వం అసలు ఆలోచించుటలేదని చెప్పెను.

దేశములో అకస్మాత్తుగా ఏర్పడిన

[5 పేజీ చూడుడు]

ఆంధ్రరాష్ట్రనిర్మాణమును ఆపరాదని బొంబై మాజీమేయరు సూచన

భాషా రాష్ట్ర విచారణ సంఘానికి జయకర్ ప్రభృతుల సూచనలు

బొంబాయి, నవంబరు 8: బొంబాయి మాజీ మేయరు హాస్సేన్ భాయ్ లాల్జీగారు నేడు భాషారాష్ట్రకమిషనుయెదుట సాక్ష్యమిచ్చుచు, ఆంధ్ర, కేరళ రాష్ట్ర నిర్మాణమును ఆపుచేయుంచరాదని చెప్పిరి. కర్ణాటక, మహారాష్ట్ర, గుజరాట్‌లను ప్రత్యేక రాష్ట్రములుగా చేయువిషయమై ప్రస్తావించుచు బొంబాయిప్రజలు విడిపోరాదని అందరు కలిసియుండి భారతదేశమున కంతటికిని మార్గదర్శకులు కావలెనని లాల్జీగారు చెప్పిరి. 10 సంవత్సరముల యనంతరము, 5 సంవత్సరముల యనంతరమైనను పరిబొంబాయి రాష్ట్ర విభజనకు తనకు అభ్యంతరం లేదని ఆయన చెప్పెను. ఒక్క బొంబాయి నగరమును మాత్రము ప్రత్యేక రాష్ట్రముగా చేయుటకు లాల్జీగారు విముఖులుగా నుండిరి.

గ్రేటర్ ఎనరబుల్ జయకర్‌గారు తన యభిప్రాయములను కమిషనువారికి తెలుపుచు ఆ సూరాష్ట్రమును ప్రత్యేకరాష్ట్రముగా చేయవలెననిరి. ఈ రాష్ట్ర రాజధాని బొంబాయిగా నుండవలెననిరి.

కోంకన్ కళా, శాస్త్రసంస్థ డైరెక్టరు జార్జి మోరీస్‌గారు సాక్ష్యమిచ్చుచు, మన చరిత్రలో ఈక్లిష్టసమయమున భాషాప్రయుక్తరాష్ట్ర విభజనము నూతనముగా భారత దేశమునకు చేకూరిన స్వాతంత్ర్యమునకు మహోపద్రవము కలిగించు ననిరి. ఐనప్పటికి విభజనకు గడంగినయెడల బొంబాయి నగరం రాజధానిగా నూతనముగ కోంకన్ రాష్ట్రమును నిర్మింపవలె ననిరి. కోంకన్‌లో చేరవలసిన ప్రాంతములను ఆయన నిర్దేశించెను.

జీవరాజ్ మెహతా అభిప్రాయము

రాజకోట, నవంబరు 8: దేశక్షేమము నకుగాను భాషారాష్ట్ర నిర్మాణమును అవసరపక్షము పది సంవత్సరముల వరకు ఆపియుంచవలెనని బరోడా ప్రధాని డా॥ జీవరాజ్ మెహతాగారు అసోసియేటెడ్ ప్రెస్ వారితో ప్రసంగించుచు చెప్పిరి.

కథియవారును, బరోడాను, సౌరాష్ట్రములతో సహా బొంబాయి రాజధానిలో కలిపి వేయవలెనని, ఇందువల్ల ప్రజలు ఆర్థికముగాను, సాంఘికముగాను, రాజకీయముగాను - భపడెదరని మెహతాగా రనిరి.

హైదరాబాద్‌ను భాషాప్రయుక్తంగా విభజించుటకిది అదనుగాదని మున్షీగారి వాదం

భొంబాయి, నవంబరు 8: వచ్చే అయిదేళ్లు భారతజాతికి చాలా కష్టకాలం అనిచెబుతూ, ఈ విషమస్థితిలో జాతీయప్రభుత్వాన్ని శాయశక్తులా బలపరచవలసిన బాధ్యత ప్రజలందరిమీద ఉన్నదని, ఇండియా ఏజెంటుజనరల్ కె. ఎం. మున్షీ నేటి రాత్రి ఇక్కడ విజ్ఞప్తి చేసెను.



తాను ఏజెంటుజనరలుగా నియమింపబడిననాటినుంచి ఇంతవరకు సంస్థానంలో జరిగిన వివిధసంఘటనలను వరుసగా వివరించి సంస్థానమును తక్షణమే విభగించవలెనని ఇటీవల కొందరు ప్రారంభించిన ఆందోళనను మున్షీ అధిక్షేపించెను. "ఇటువంటి దీర్ఘకాల పథకములన్నిటినీ తాత్కాలికముగా అటుగుడ నెట్టి వేయవలెను. సిద్ధాంత సూత్రములపై శుష్కచర్చలోనూ రాష్ట్రీయస్పర్థలలోనూ కాలక్షేపము చేయుటకు ఇది తరుణముకాదు."

బొంబై రాష్ట్ర కాంగ్రెసు సంఘం వారు ఏర్పాటు చేసిన సన్మానసభలో మున్షీగారు చేసిన ఉపన్యాస సారాంశం ఇది.

"పండిట్ జవహర్లాల్ నెహ్రూ అంతర్జాతీయ రంగంలో భారతదేశముయొక్క పరువు ప్రతిష్ఠలను ద్విగుణీకృతమొనర్చెను. దేశమునకు, ఈ అంతర్జాతీయ ప్రతిష్ఠకు అనుగుణమైన ఆంతరంగిక శక్తిసామర్థ్యములు సర్దార్ వల్లభాయ్ పటేలు వలన చేకూరెను. గత చరిత్ర చెప్పిన పాఠములను మనము విస్మరింపరాదు. కేంద్ర ప్రభుత్వముల దౌర్బల్యమే మనజాతికి పతనహేతువు అయినది. అలెగ్జాండర్ కాలం నుంచి పశ్చిమోత్తర సరిహద్దు శత్రుసేనా వాహినులకు ముఖద్వారంగా ఉపయోగపడుతూ వచ్చినది. అందుచేత మనం కేంద్రప్రభుత్వమును బలిష్ఠ మొనర్చవలెను. పండిట్‌జీ చెప్పినట్లు ఇండియా మరణించినచో, మనం అందరమూ మరణించినట్లే. ఇండియా సజీవంగా ఉంటేనే మనం అంద

(5-వ పేజీ చూడుడు)

భారత ప్రభుత్వ కరెన్సీనోట్లపై రాజుమొహరుస్థానే అశోకస్తూపము

రెండుమూడుమాసాల్లో కొత్తనోట్లు జారీకావచ్చు

న్యూఢిల్లీ, నవంబరు 8: క్రొత్త కరెన్సీ నోట్ల నమూనాలను యిప్పుడు తయారు చేయుచున్నారు. ఈ క్రొత్త నోట్లపై రాజుగారి శిరస్సుకు బదులు అశోక స్తంభముండును. మొదట ఒకరూపాయ నోట్లతో యిది ప్రారంభమగును. ఈ క్రొత్త నోట్లు రాబోవు సంవత్సర ప్రారంభమున జారీ యగును.

ఈ విధమైన పెద్ద క్రొత్తనోట్లు జారీయగుటకు కొంతకాలము పట్టును. ఇప్పుడు కరెన్సీనోట్లపై నున్న రిజర్వు బ్యాంకు డైరెక్టరు సంతకమునకు బదులు ఆర్థిక శాఖ కార్యదర్శి సంతకముండును. క్రొత్త నోట్లను ప్రవేశపెట్టిన తరువాతగూడ ప్రస్తుత నోట్లు చెల్లును. (గ్లోబ్)

కాశ్మీర్‌లో ఐక్యరాజ్యసమితి అజ్మాయిషీని జనవాక్య నిర్ధారణ

భద్రతామండలికి ఉపసంఘం చేసే సూచన

ప్యారిస్, నవంబరు 8: నేడు జనీవా నుండి ఇచ్చటికివచ్చిన కాశ్మీరుకమిషను వారు కాశ్మీరుసమస్య అంతటిపైనను నివేదిక వ్రాయుపనిని సాగించుటకుగాను నేడు సభ జరిపిరి. ఇంతవరకు వారినివేదిక కాశ్మీరు సంఘటనలను మొదటినుండి యిప్పటి వరకు క్రమముగావివరించుటకు సంబంధించియున్నదని, నిర్ణయములను గూర్చిగాని, సలహాలను గూర్చిగాని వారింకను వ్రాయలేదని తెలియుచున్నది.

చాలా సంశయించినమీదట కమిషను వారు కొన్ని సలహాలు గావింప నిశ్చయించినట్లు తెలియుచున్నది. ఈ సలహాలను వారు నివేదికయందలి ముఖ్యభాగములో పొందుపరుపక పోవచ్చును. ఈ సలహాల విషయమై వారింకను నిర్ణయముల గావింపలేదు. ఐనను వారి ఆలోచనాధోరణి ఐక్యరాజ్యసమితి అజమాయిషీని కాశ్మీరులో ప్లెబిసైటు జరుపుటకు అనుకూలముగానున్నదని విశ్వసింపబడుచున్నది. కాశ్మీరులో నాల్గురకముల సైన్యములు అనగా భారత సైన్యములు, కాశ్మీరుసంస్థాన సైన్యములు, ఆజాద్ కాశ్మీరు సైన్యములు, పాకిస్థాను సేనలు పోరాడుచుండుటచేత ప్లెబిసైటు జరుపుటలో గల కష్టములను కమిషను సభ్యులు గ్రహించియున్నారు. ప్రస్తుతపరిస్థితులలో ప్లెబిసైటు జరుపుటకు యేదో మార్గము కనిపెట్టుట కష్టమగుటచే కమిషనువారు నివేదికను వ్రాసి భద్రతాసంఘమునకు సమర్పించుట కింకను రెండు వారములు పట్టునని తెలియుచున్నది.

శత్రువుల పలాయనము

న్యూఢిల్లీ, నవంబరు 8: నేడు రక్షణశాఖవారు ఈ క్రింది ప్రకటన గావించిరి:— "చకోటీకి 5 మైళ్ల ఈశాన్యమున మూడు వందలనుండితో కూడిన శత్రుసైన్యము మధ్య

(5-వ పేజీ చూడుడు)

మద్రాసు రాజధానికి సోల్‌డిస్ట్రిబ్యూటర్లు:
ఎం. కె. ఏ. అండ్ కంపెనీ,
23. నైనియప్ప నాయకర్ వీధి, మద్రాసు.

యు. ఎస్. ఎ. ఫౌంటెన్ పెన్ ఉచితం
ప్లాట్ షేప్ రిస్టువాచి రు. 19/8-



అన్నివాచీలు స్విస్‌మేడ్ రాళ్లఅమర్చినవి. లీవరు మెషీనులు. గట్టి మెషినరి. పైపు సరిగజాపును. 5 ఏళ్ళ గ్యారంటి. బొమ్మలో మాదిరి ఆకారము.

5 రాళ్ల ప్లాట్ షేప్ క్రోమియంకేసు రు. 19/8
6 ,, చిన్నసైజు రు. 23/8 బెస్టు రు. 27/-
5 ,, చిన్నప్లాట్ సెంటర్ సెకండ్ రు. 30/8
7 ,, రోల్డుగోల్డు (10 సం.గ్యా.) రు. 46/-
15 ,, క్రో. రు. 34 సెంటర్ సెకండ్ రు. 38/-
15 ,, రోల్డుగోల్డు (10 సం.గ్యా.) రు. 60/-

పోస్టేజి 12 అ. అదనము. 2 వాచీల ఆర్డరుపై పోస్టేజి, రు. 8/8- ఖరీదు గల (యు. ఎస్. ఏ.) ఫౌంటెన్ పెన్ ఉచితము.

PARAGON WATCH Co.,
Post Box No. 11419, Calcutta 6 (A.)

ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్.

హెడ్డాఫీసు: మద్రాసు.

లోకల్ ఆఫీసులు:

ఎస్‌ప్లనేడ్, ఎగ్మూరు, ట్రిప్లికేన్, మౌంట్ రోడు, రాయపేట, మైలాపూరు, త్యాగరాయనగరు: పురశవాకం, రాయపురం, మద్రాసు ప్రెసిడెన్సీలో అన్ని ముఖ్యమైన తావులందును, బొంబాయిలోను బ్రాంచీలు సబ్ ఆఫీసులు కలవు.

జారీచేసి. చందావేసిన

మూలధనము	రు. 72,00,000
అడగబడిన్న మూలధనము రు.	58,00,000
రిజర్వుఫండ్	రు. 62,00,000

అన్నిరకముల బ్యాంకింగువ్యాపారము చేయబడును.

ఎన్. గోపాల అయ్యర్,
సెక్రటరి.

ప్రకటన

హిందూ 5-11-1948 తేదీ పత్రికలో, సిలోను, బర్మా, అనుమతింపబడిన తదితర దూరప్రాచ్యదేశములకు ఉల్లిగడ్డలు, బెల్లం, మిర్చి ఎగుమతులగురించి 28-10-1948 తేదీగల న్యూఢిల్లీ, ఇండియా గవర్నమెంటు, ఆహార మంత్రివర్గమువారి ప్రకటన యొకటి చేయబడినది. అందు "క్రొత్తవారు" అను తరగతులక్రింద చేయు దరఖాస్తుదారులందరు సదరు ప్రకటనలోని 3-వ పేరాను గమనింపవలసినదిగా కోరబడుచున్నారు. అవసరమైన డాక్యుమెంట్లతో సహా దరఖాస్తులు మద్రాసు చేపాక్‌లోని సివిల్ సప్లయిస్ కమీషనరు గారికి 25-11-48 లోగా చేరునట్లు పంపవలసినదిగా వారికి తెలియపరచనైనది.

ఎస్. ఎస్. మణి,
సివిల్ సప్లయిస్ కమీషనరు సెక్రటరి,
చేపాక్, మద్రాసు.

టెండరు నోటీసు

నిడుబ్రోలు పంచాయతీ బోర్డు,
గుంటూరు జిల్లా.

ఈ క్రింద పేర్కొనబడిన పనులకు టెండర్లు సీల్డు కవరులో 20-11-48 శనివారము సాయంకాలము 4 గంటలవరకు పంచాయతీ బోర్డు ఆఫీసులో గైకొనబడును. వివరములు ఆఫీసు పనికాలమందు తెలిసికొనవచ్చును. సదరు టెండర్లు 20-11-48 తేదీ సాయంత్రము 4-30 గంటలకు పరిష్కరింపబడును.

పనిపేరు	ఎస్టిమేటు మొత్తం	డిపాజిట్టు
1. పాయిఖానా దొడ్డి Septic Tank latrine కట్టుట	రు 2800/-	రు 140/-
2. సేతాజీనగరులోని, 1-వ లేను రోడ్డు వేయుట (మట్టిపని)	రు 500/-	రు 15/-
3. లైటింగు సామగ్రి సప్లయి చేయుట	రు 800/-	రు 50/-

(సం) వాసిరెడ్డి రామయ్య,
1-11-48. కార్యనిర్వహణాధికారి.
పంచాయతీ బోర్డు ఆఫీసు, నిడుబ్రోలు.

అద్దె ప్రకటన

కృష్ణాజిల్లా నందిగామ తాలూకా జగ్గయ్యపేట గ్రామములో వున్న శ్రీ శీతారాఘవ ఆంజనేయ రైసు అండ్ గ్రౌండునట్టు ఆయిలు జిన్నింగు ఫ్యాక్టరీ తాలూకు మార్షల్ బ్రిటానియా 10×12 హార్సు పవరు గల పోర్టబుల్ స్టీము ఇంజనున్నూ 1 శనగకాయ కర్ష్యాణి డికార్టికేటరున్నూ 2 రైస్ సిష్టమున్నూ, 8 అండర్ సక్ ఎక్స్పెల్లరున్నూ, 4 జిన్ను రాటములు నాల్గున్నూ, ఈ మెషినరీకి సంబంధించిన పరికరములున్నూ బిల్డింగులున్నూ కలవు. దీనిని 12-11-48 తేదినుండి 30-9-1951 తేదివరకు లీజుకు ఇచ్చుటకుగాను జగ్గయ్యపేటలో 12-11-48 తేది శుక్రవారము సాయంత్రం 4 గంటలనుంచి బహిరంగంగా వేలం వేయబడును. కావలసినవారు ఈదినవ్రాసిన వారివల్ల తెలుసుకొనవచ్చును. పాట షరతులు పాటకాలమందు తెలుపబడును.

పారేపల్లి సూర్యనారాయణస్వామి,
సత్యనారాయణ,
మేనేజింగు పార్టనర్సు, జగ్గయ్యపేట.

అల్ప సంఖ్యాకుల సమస్యలు

తూర్పు పంజాబ్ జాతీయవాదుల సభ

అంబాలా, నవంబరు 7: తూ. పంజాబులో పరిష్కారము కావలసి మిగిలియున్న ముఖ్య హిందూ-సిక్కు సమస్యలవిషయమై ఒకయభిప్రాయమునకు వచ్చుటకుగాను 25 మంది హిందువులతోను సిక్కులతోను కూడిన ఒక ఉపసంఘము నేటిఉదయము యిచ్చట సమావేశమయ్యెను. దీనిలో ప్రధాని, మంత్రులు, ఎసెంబ్లీ స్పీకరు కలరు. ఈ సభ రెండు మూడు రోజులు జరుగును. సభవారు నేడు మూడు దృక్పథములనుగూర్చి విచారించిరని తెలియుచున్నది. (1) సంయుక్త నియోజక వర్గములద్వారా ఎన్నికలు జరగవలెను. ప్రతి సంఘము తన యోగ్యతపై ఆధారపడవలెను. ఇది జాతీయవాదుల దృక్పథము. (2) ఉద్యోగములలోను, శాసనసభలలోను యిప్పుడున్న సాంఘిక ప్రాతినిధ్యమును క్రమేపి పది సంవత్సరములలో తొలగించవలెను. (3) సిక్కులు ప్రత్యేక సంఘముగా నుండవలెను. రాష్ట్రమునందలి మైనారిటీల సమస్యను విచారించుటకుగాను ఈ ఉపసంఘమును యిటీవల తూ. పంజాబు ఎసెంబ్లీ స్పీకరు, రాష్ట్రప్రధాని యేర్పరచియుండిరి.

తూ. పంజాబునుండి రాజ్యాంగ పరిషత్తుకు ఎన్నుకొనబడిన ఇండియా ప్రభుత్వ రక్షణశాఖ మంత్రి సర్దార్ బలదేవసింగ్ గారును, ఆహారశాఖ మంత్రి జయరామదాస్ దౌలత్‌రాంగారును కొంతకాలము జరిగినతరువాత సభా చర్చలలో పాల్గొనిరి. మైనారిటీ సమస్యల పరిష్కారమునకు అంగీకారయోగ్యమైన మార్గములను సభవారికి సాధ్యమైనంత త్వరలో నివేదించుటకు సభవారు పదిమందితో కూడిన ఒక ఉపసంఘము నేర్పరచిరి. ఈ ఉపసంఘము వెంటనే చర్చలు ప్రారంభించెను.

సాంఘిక ప్రాతినిధ్యమునకు ప్రాతికూల్యము

మైనారిటీ సమస్యలపై అభిప్రాయము కనుగొనుటకుగాను ఉదయము తూ. పం. కా. కమిటీ కార్యదర్శి ప్రముఖజాతీయవాదులసభ నొకదానిని సమావేశపరిచెను. ఉద్యోగములలోను, శాసనసభలలోను మైనారిటీలకు సాంఘిక ప్రాతినిధ్యమునగుటకు సభలో అందరు ప్రతికూలముగా నుండిరని తెలియుచున్నది. మాస్టర్ తారాసింగు నేటి ఉదయము యిచ్చటికివచ్చి ఒక సభను సమావేశపరిచెను. ఈ సభలో 'ఆయన సిక్కు సంఘముయొక్క ఐక్యతను రక్షించవలెనను కోర్కెలను పునరుద్ఘాటించెను. మైనారిటీలకు సాంఘిక ప్రాతినిధ్య మొసంగుటకు శరణాగతుల యోగక్షేమ సంఘకార్యదర్శి దత్తాగారుగూడ ప్రతికూలముగా నుండిరి. ఎవరికైన ప్రత్యేక ప్రాతినిధ్య మవసరమైనయెడల అది తూర్పు పశ్చిమపంజాబులనుండి వచ్చిన శరణార్థులకేనని ఆయన చెప్పెను.

కొత్త తోకచుక్క

ఎడిలైడ్, నవంబరు 7: ఒక ఆస్ట్రేలియా మానిసుడు నేటి తెల్లవారుజామున 3 గంటలకు క్రొత్త తోకచుక్కను చూచినట్లు ప్రకటించినాడు. విమానములోని ప్రయాణీకులుకూడా దానిని చూచినారు. తెల్లవారుటకుముందు 90 నిమిషములు ఈ తోకచుక్క అగపడింది. ఇంతవరకూ కనపడినవానిలో అధిక ప్రకాశవంతమైన తోకచుక్కలలో సమానముగా ఇది ప్రకాశించినదట. అనగా శుక్రగ్రహం ప్రకాశంలో దాదాపు సగం ప్రకాశమున్నమాట. ఇది ఇదివరలో కనిపించని క్రొత్త తోకచుక్క అని ఆస్ట్రేలియా ప్రభుత్వపు ఖగోళశాస్త్రజ్ఞుడు తన అభిప్రాయమును తెలిపినాడు.

అఖిల మైసూరు కాంగ్రెస్ కమిటీ తీర్మానం

బీరూర్, నవంబరు 7: అఖిలమైసూరు సంస్థానకాంగ్రెసు కమిటీ ఇవాళప్రొద్దున ఇక్కడ సమావేశమై కర్నాటక సంస్థాన విలీకరణ గురించి కార్యవర్గం కావించిన తీర్మానమును ఆమోదించెను.

మైసూరు మహారాజా వారు మాత్ర ఆధిపత్యంక్రింద ఐక్య కర్నాటకమును స్థాపించవలెనని లోగడ చేసిన ప్రకటననే సంస్థాన కాంగ్రెసు కమిటీవారు నేటి తీర్మానములో పునరుద్ఘాటించిరి.

మైసూరు మహారాజాతోనూ, కర్నాటక ప్రాంత నాయకులతోనూ, భారత ప్రభుత్వంతోనూ సంప్రతింపులు జరిపి, లక్ష్యసాధనకు మార్గమును సుకరము చేయగలందులకై ఈ దినన సభ్యులలో ఒక సబ్‌కమిటీ నియమింపబడెను:

సిద్ద లింగయ్య (అధ్యక్షుడు); టి. సుబ్రహ్మణ్యన్; ఎస్. చెన్నప్ప; ఏ. జి. రాండిగౌడ (కార్యదర్శి); కె. జి. వాడెయార్ ఈ సబ్‌కమిటీవారు సాధ్యమైనంత త్వరలో పని ముగించుకొని సంస్థాన కాంగ్రెసు కార్యవర్గానికి తమ సంప్రతింపుల ఫలితాలనుగురించి వెంటనే నివేదిక అందజేయవలెనని నిర్ణయింపబడెను.

'రైతు' పదమునకు రంగాగారి నిర్వచనం

వ్యవసాయకూలీలకు విజ్ఞప్తి

'రైతంటే పొలమున్నా లేకపోయినా పొలముపై పనిచేసి తన జీవనోపాధిని సంపాదించుకొనువాడు. కేవలం పొలంసొంతము సంబంధంచేసుంటూ ఏ బస్తీలలోనో నివసించు వారు రైతులు కారు.' అని శ్రీ ఎన్. జి. రంగాగారు, సర్దార్ వల్లభభాయి పటేల్ జన్మదినోత్సవసందర్భంలో అక్టోబరు 31 న పచ్చల తాడిపర్రులో ఉపన్యసించిరి. రైతులందరు రైతుకాంగ్రెసులో చేరవలెనని వారు ఉద్బోధించిరి.

వ్యవసాయ కూలీలందరు వ్యవసాయ కూలీ కాంగ్రెసులో చేరవలెనని విజ్ఞప్తి చేస్తూ రంగాగారిట్లనిరి. ఇటీవల కొందరు కాంగ్రెసువారు, బాధ్యతగల మంత్రులు వ్యవసాయ కూలీలలో చీలికలు తెచ్చి, రాష్ట్రీ కాంగ్రెసుచే గుర్తింపబడి, కాంగ్రెసులో భాగంగా పనిచేస్తున్న వ్యవసాయకూలీ కాంగ్రెసుకు పోటీగా వేరుసంఘములు లేవతీస్తున్నారు. ఇది విచారకరం. అట్టి పోటీ కాంగ్రెసు ఏ మాత్రం గుర్తించబోదు. అంతేగాక బాధ్యతగల మంత్రులు కొందరు వ్యవసాయకూలీ కాంగ్రెసుపై దాని సోదర సంస్థయైన రైతు కాంగ్రెసుపై లేనిపోని నిందలువేస్తూ తమ స్వప్రయోజనాలకోసం దుష్ప్రచారం చేస్తున్నారు. పీటిని పేటిని నమ్మక, వ్యవసాయ కూలీలందరు వ్యవసాయకూలీ కాంగ్రెసులో చేరాలని నా విజ్ఞప్తి.

తర్వాత రంగాగారు మునిపల్లెలో ఉపన్యసించుచు, "ప్రస్తుత ఆర్థికవ్యవస్థలో, జాతీయసంపదలో గ్రామస్థులకు ముట్టవలసినభాగం ముట్టుటలేదనిరి, వాళ్ళపంటకు రావలసిన ధర వచ్చుటలేదు. తత్ఫలితంగా రైతులు, వ్యవసాయకూలీలు నష్టపడుచున్నారు. వారి జీవితం దుర్భరంగా వున్నది. వీరిద్దరి ఆర్థికస్థితి బాగుపడవలెనంటే, యిద్దరు కలసి ధాన్యమునకు హెచ్చుధర తెచ్చుకొనవలెను. ఆ విధంగా అదనపుధర తెచ్చుకున్నప్పుడు, వ్యవసాయకూలీలకు హెచ్చు కూలివచ్చి, వారి స్థితికూడ బాగుపడును. వ్యవసాయ కూలీలు వ్యవసాయకూలీ కాంగ్రెసును బలపరచుకొని, రైతులను తోడు చేసుకొని ఆందోళన సాగించినపుడే, వారి కోర్కెలు ప్రభుత్వపు చెవుల బడును. అపుడే గ్రామాలస్థితి బాగుపడును అనిరి.

ఖూనీ నేరస్తునికి ద్వీపాంతరవాస శిక్ష

తెనాలి, నవంబరు 7: యీపూట్టుంలో లోగడ కోగంటి సాంబయ్య యను వానిని పట్టపగలు కత్తితో పొడిచిచంపి స్వయముగా పోలీసువారికి పట్టుబడిన మేకల కృష్ణమూర్తి అను వానికి సెషన్సు కోర్టువారు 14 సం|| ద్వీపాంతరవాస శిక్ష విధించిరి. నిందితుడు రాజమండ్రి సెంట్రల్ జైలుకు పంపబడెను.

మునిసిపల్ రేడియో అపహరణ

తెనాలి, నవంబర్ 7: ఇచ్చటి అయితానగరప్పాలెం గ్రామంలో మునిసిపల్ రేడియోను ఎవరో గొంగిలించుకొని పోయిరి. లోగడ మునిసిపల్ గడియారము ఒకటి దొంగలింపబడెను. పోలీసువారు దర్యాప్తు గావించుచున్నారు.

గాంధి దీనబంధుఆశ్రమానికి దానాలు

చికాకోల్, నవంబర్ 5: విజయనగరం మహారాజాగారు ఆముదాలవలసలోని గాంధీ దీనబంధు ఆశ్రమ భవన నిర్మాణమునకు రూ. 10,000/-లు- ఇవ్వవాగ్దానము చేసిరి. పాలకొండ వాస్తవ్యుడు చిరంజీవి దాసుగారు ఆశ్రమమునకు 10ఎకరముల పొలం ఇచ్చెదమనిరి.

అంతర్వేదిపాలెం ఫిర్కా శెట్టిబలిజ సంఘం

మలికిపురం, నవంబరు 5: అంతర్వేదిపాలెం ఫిర్కా శెట్టిబలిజ సంఘంవారు 3-వ తేదీన రుద్రరాజు రామలింగరాజుగారి అధ్యక్షతను సమావేశమై, మద్యనిషేధంవల్ల వృత్తి కోల్పోయినవారికి, రాజకీయబైదీలకివ్వగా మిగిలిన గయాళీభూములను ఇవ్వవలెనని, వీరినిమిత్తం చేతిపరిశ్రమనొకదానిని స్థాపింపవలెనని ప్రభుత్వమును కోరుచు తీర్మానించిరి.

యాజ్ఞవల్క్య మహాజనసభ

గుంటూరు, నవంబరు 6: అఖిలభారత యాజ్ఞవల్క్య మహాజనసభలు ఇచ్చట జరుపువిషయమై యాలోచించి ఆహ్వానసంఘము ఏర్పాటుచేసుకొనుటకై ఈనెల 14-న దేశభక్త కొండా వెంకటప్పయ్యపంతులుగారి భవనమున ఒక సమావేశము జరుగునని ఆ సంఘము [illegible] రావలెనని, [illegible] యాజ్ఞవల్క్య సంఘ కార్యదర్శి [illegible] చలపతిశాస్త్రి గారు వ్రాసిరి.



బర్మా-షెల్ ఆయిల్ స్టోరేజ్ అండ్ డిస్ట్రిబ్యూటింగ్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఇంగ్లండులో ఇన్ కార్పొరేట్ చేయబడినది)

ప్రకటన

"శ్రీజయలక్ష్మి జ్యూయలరీ మార్టు ప్రొప్రైటర్లు - కొత్తూరు రాధాకృష్ణమూర్తి అండు బ్రదర్సు బెజవాడ" (ఫరం రెం|| 1038/44) అనే ఫరంలోని ఒక భాగస్థుడగు కొత్తూరు వెంకటేశ్వర్లు ది 9-4-1948 నుండి విరమించుకొన్నాడనిన్ని, ఆతనికి ఈ ఫరంలో యెట్టిసంబంధము లేదనిన్ని యెల్లరకు తెలియచేయడమైనది.

కొత్తూరు రాధాకృష్ణమూర్తి,
11-9-48 పార్టనరు.

నోటీసు

బెజవాడ సబ్ కోర్టులో
O. S. 71/1948.

వాది: పజ్జా కోటయ్య.

ప్రతివాదులు: 1 రావి అన్నపూర్ణమ్మ, 2 యీ సూర్యప్రకాశరావు, 3 యీ వెంకటకృష్ణయ్య, 5 రావి రామమ్మ, 6 కంతంనేని పెద అంజయ్య, 7 యీ రామాంజయ్య, 8 యీ వెంకట్రామయ్య.

ఈ దావాలో ప్రతివాదులకు దావా సమనులు సర్వ్ కానందున పత్రికలో ప్రచురణ నిమిత్తము వుత్తర్వు అయి 25-11-48 తేదికి వాయిదా వేయబడియున్నది. ఆక్షేపణ వున్నయెడల వాయిదా రోజు పగలు 11 గంటలకు కోర్టుకు హాజరై మనవిచేసుకొనవలెను. లేనియెడల ప్రతివాదుల పరోక్షమందు దావా తీర్మానము పొందబడును.

(సం) పి. బి. వి. పూర్ణానందశాస్త్రి,
5-11-48. వాది తరఫు వకీలు.

టెండరు

కర్నూలులోని గవర్నమెంటు హెడ్ క్వార్టర్సు హాస్పిటలుకు, నంద్యాల, మార్కాపురం, బంగనపల్లిలోని గవర్నమెంటు ఆస్పత్రులకు ఆహారపదార్థములు యితర హాస్పిటలు వస్తువులు సప్లయి చేయుటకు 3-1-1948 తేది సోమవారము మధ్యాహ్నము 2 గంటలవరకు సీలు చేయబడిన టెండర్లు కోరబడుచున్నవి. మిగతా వివరములు దిగువ సంతకముదారునుండి తెలిసికొనవచ్చును.

కర్నూలు 2-11-48. | సి. రంగస్వామి రెడ్డి, డిస్ట్రిక్టు మెడికల్ ఆఫీసరు.

EDUCATIONAL

"RAJA LAKHAMAGOUDA LAW COLLEGE, BELGAUM."

THE COLLEGE REOPENS from 10th November 1948. The College is affiliated to the Bombay University. Students who have passed Inter Arts, Science or Commerce Examinations of a recognised University are admitted to the 1st LL. B. class. The course extends over two years.

Applications to the College and Hostels will be received in the office from 6th November 1948 onwards. Hostel accommodation for about 120 students is available.

4-11-48 PRINCIPAL.



రాజ్యాంగ నిర్మాణంపై పరిషత్తులో చర్చ

అల్ప సంఖ్యాకవర్గాల విమర్శలు

న్యూఢిల్లీ, నవంబరు 8: భారత రాజ్యాంగ పరిషత్తు నేడుదయం తిరిగి సమావేశం కాగానే రాజ్యాంగ నిర్మాణం పై సామాన్యచర్చ జరిగింది. పరిషదధ్యక్షులు డా॥ రాజేంద్రప్రసాద్ అస్వస్థులుగా నున్నందున ఉపాధ్యక్షులు శ్రీ హెచ్. సి. ముఖర్జీగారు అధ్యక్షత వహించిరి. నేడు సభకు మద్రాస్, సంయుక్త రాష్ట్రములు, మధ్య రాష్ట్రము, అస్సాము మొదలగు రాష్ట్రముల ప్రధానులు దాదాపు అందరూ వచ్చిరి. దాదాపు 60 మంది చర్చలో పాల్గొననున్నారనీ, అందువలన రేపుకూడా సామాన్యచర్చ జరుగుననీ శ్రీ ముఖర్జీగారు ప్రకటించిరి. నేడు ముందుగా అల్పసంఖ్యాక వర్గముల వారికి అవకాశ మివ్వబడినది.

బేగ్ గారు రాజ్యాంగ నిర్మాణమును, ప్రభుత్వ రూపమును విమర్శించుచూ ఇది నియంతృత్వమునకు దారితీయు అవకాశమునుగలదనిరి. పౌరుల హక్కులను నిరోధించు అవకాశమున్నది. అల్ప సంఖ్యాక వర్గములకు నిష్పత్తి ప్రాతినిధ్యము నివ్వనిచో కనీసంస్థానముల ప్రత్యేకించు పద్ధతి నైననూ అమలు జరిపితీరవలెననిరి. జడ్. హెచ్. లాహిరీగారు దేవనాగరి, ఉర్దూ లిపుల రెండింటిలోనూ హిందూస్తానీ జాతీయ భాషగా నుండవలెననిరి. ప్రజాస్వామ్యం భారత దేశానికి క్రొత్తదనీ, అందువలన ప్రభుత్వములకు ఇచ్చు అధికారములు పరిమితముగా నుండవలెననీ లేనిచో అధికారము దుర్వినియోగపరచబడుననీ వారు చెప్పిరి. ప్రజల ప్రాథమిక హక్కులను భగ్నపరచు ఆర్డినెన్సు అధికారము ప్రభుత్వములకు ఇవ్వరాదనిరి. అల్పసంఖ్యాకవర్గములకు ప్రత్యేక నియోజకవర్గము లేర్పాటుకావలెననీ, ప్రభుత్వోద్యోగములలో అల్పసంఖ్యాక వర్గములకు నిర్ణీత సంఖ్యగల స్థానములను ఇచ్చునట్లు శాసనరీత్యా నిబద్ధముకావలెననీ చెప్పిరి.

ఒకరు: పాకిస్తాన్ మాటేమి?"

లారీ: "పాకిస్తాన్ అడుగుజాడల్లో నడవాలని నాకు లేదు. నేను భారత పౌరుడను నా హక్కులను కోరుచున్నాను."

ప్రజల సర్వస్వతంత్ర ప్రజాస్వామ్యాధికారమును గుర్తించునట్లు రాజ్యాంగములో లేకపోవుట పెద్ద లోపమని హుస్సేన్ ఇమామ్‌గారు చెప్పిరి. రాష్ట్రములకు, సంస్థానములకు మధ్యవ్యత్యాసము చూపుట న్యాయముకాదనిరి. హిందీ, ఉర్దూలలో ఏభాషకు చెందని హిందూస్థానీ వాడుక భాషను జాతీయ భాషగా పరిగణించవలెననిరి. అల్పసంఖ్యాకవర్గములనుగురించి ప్రసంగించుచూ గతమును అందరూ మరచిపోవలెననిరి.

స్త్రీలకు పురుషులతో సమాన ప్రతిపత్తి నిచ్చినందుకు బీగం అజీజ్ రసూల్ గారు సంతృప్తి ప్రకటించిరి. అల్పసంఖ్యాక వర్గాల ప్రత్యేక స్థానాలను కోరుటలో అర్థము లేదనీ, అధికసంఖ్యాకవర్గాల సుహృద్భావం పొందుటకు యత్నించవలెననీ చెప్పిరి. గ్రామవ్యవస్థ హానికరమని బీగం గారు చెప్పిరి.

రాజ్యాంగములో గ్రామములను ప్రధాన అంగములుగా పరిగణించవలెనని మనోమోహనలాల్ గారు చెప్పిరి. అల్ప సంఖ్యాకులకు రాజ్యాంగము అత్యంత తృప్తికరముగ నున్నదని వి.ఐ. మునిస్వామి పిళ్లెగారు చెప్పిరి. భాష విషయమై ఎట్టి నిర్బంధమూ ఉండరాదని చెప్పిరి. దక్షిణదేశములో నూటికి ఒకరికి కూడా హిందీగాని హిందూస్తానీగాని అర్థము కాదనిరి.

రాజ్యాంగ నిర్మాణములో భారతీయ ప్రవృత్తి భ్రాంతిగా లోపించినదని గోకుల్ భాయిభట్ గారు విమర్శించిరి. గ్రామ పంచాయితీలకు స్థానములేని ఏ రాజ్యాంగంగాని భారత దేశానికి అనుకూలము గాజాలదనిరి. రాష్ట్రవర్గములను చేర్పవలెనని సూచించిరి. భాషాప్రయుక్తరాష్ట్ర విభజన పది సంవత్సరాలు వాయిదా వేయవలెననిరి.

రాజ్యాంగనిర్మాణం ఆమోదింపబడిన అనంతరం, దీనిని గురించి ప్రజల అభిప్రాయము గ్రహించుటకు ఎన్నికలు జరిపి క్రొత్త శాసనసభను ఎన్నుకొనవలెనని శ్రీమతి వేలాయుధపాణిగారు సూచించిరి. సవరణ చేయుటకు ముమ్మందు శాసనసభకు అధికార ముండవలెననిరి.

ఇంకనూ పాకిస్తాన్‌లోఉన్న హిందువులలో భారతదేశం రాగోరువారికి పౌరహక్కులిచ్చు ఏర్పాటుండవలెనని జ్ఞాని గురుముఖసింగ్ ముసాఫిర్ గారు సూచించిరి. జాతీయభాషలో రాజ్యాంగం రచింపబడవలెననిరి. అస్సాం రాష్ట్రమునకు ధనసహాయం చేయుట కేర్పాటైనందుకు తృప్తి వెలిబుచ్చిరి.

అల్పసంఖ్యాక వర్గాలవారికి స్థానాలను ప్రత్యేకించినచో చాలదనీ, ప్రత్యేక నియోజకవర్గము లేర్పాటుకావలెననీ మహమ్మద్ ఇస్మాయిల్ గారు చెప్పిరి. ఇది లేనిచోట ఎంత సుహృద్భావమునకు విజ్ఞప్తులుచేసినా ఉపయోగముండదనిరి.

గ్రామపంచాయతీలపట్ల డా॥ అంబేద్కర్ గారి విమర్శను శ్రీ అల్లాడి కృష్ణస్వామిగారు ఖండించిరి.

రాజ్యాంగములోని ప్రధాన సూత్రాలను ఇదివరలోనే రాజ్యాంగపరిషత్తు తీర్మానములద్వారా సూచించినందువల్లనూ, ఆ సూత్రముల ఆధారముపైనే రాజ్యాంగము రచింపబడి నందువల్లనూ, ఇప్పుడు ఆఅంశములను తిరిగి చర్చించుట అనవసరమని వారుచెప్పిరి. ఆధునిక ప్రపంచంలో పారిశ్రామిక, వాణిజ్య, ఆర్థిక పరిస్థితులనుబట్టీ, దేశ రక్షణావసరములనుబట్టీ కేంద్రప్రభుత్వం బలవత్తరముగా నుండవలసిన అగత్యమున్నదనిరి. సమాఖ్య (ఫెడరల్) విధానం అమలులోగల దేశాలన్నిటిలోనూ క్రమముగా కేంద్రమును బలవత్తరముగా చేయు యత్నములే జరుగుచున్నవి. స్థానిక స్వపరిపాలనకు అపారావకాశము లున్నవనీ ప్రస్తుత రాజ్యాంగము ననుసరించి యైననూ గ్రామ స్వపరిపాలన వ్యాప్తికి కృషిచేయ వచ్చుననీ శ్రీ కృష్ణస్వామిగారు చెప్పిరి. ప్రజా సామాన్యమునకు అన్యాయమేమీ జరుగలేదనిరి.

సాంఘిక ఆర్థిక వ్యవస్థలనుగురించి రాజ్యాంగ మేవిధానమునూ నిర్దిష్టముగా విధించలేదు. ప్రజలు తమ అవసరములను బట్టి సామ్యవాదమునుగాని మరే వాదమునుగాని అమలు జరుపుకొనుటకు అవకాశమున్నది. రాష్ట్ర, కేంద్రప్రభుత్వముల ఆదాయములనుగురించి ప్రసంగించుచూ ప్రస్తుత పద్ధతులను సంస్కరించుట సాధ్యము గాదనిరి. పౌరస్వత్వములు మొదలగు వివరములను గురించి శ్రద్ధగా పరిశీలించ వలసిన అవసర మున్నదనిరి. సంస్థానములు, సంస్థాన కూటములు త్వరలోనే, ఈ రాజ్యాంగ నిర్మాణము ఆమోదించ బడుటలోగానే పరిషత్తులో చేరుట మేలని చెప్పిరి. రాజ్యాంగ రచన ప్రశంసాపాత్రముగ నున్నదనిరి.

శ్రీ హనుమంతయ్యగారు ప్రధాన నగరం ఢిల్లీ నుంచి మధ్యరాష్ట్రములలో ఒక నగరమునకు, దేశములో మధ్యప్రదేశమునకు మార్చవలెననిరి. ఇదిగాక అనేక సామ్రాజ్యములు జనించి పతనమొందిన ఢిల్లీ పట్టణము నవభారత ప్రధాననగరముగా నుండుట వారి కిష్టము లేదనిరి.

దేశములోని అనేకమంది ద్వైవభక్తిగల ప్రజలకోసమైనా రాజ్యాంగములో భగవంతుని పేరు తలచవలెనని పండిట్ గోవింద మాలవ్యాగారు చెప్పిరి. ఇండియా అను పేరుకు బదులు మరొకపే రుండవలెననిరి. మొదటి మూడు నాలుగు సంవత్సరాలలో సులువుగా రాజ్యాంగమును సంస్కరించు ఏర్పాటు ఉండవలెననిరి. అధ్యక్షుని ప్రజలు ఎన్నుకొనుట మంచిదని చెప్పిరి. శాసనసభలలో కౌన్సిల్‌కు 15 మంది సభ్యులను నియమించు అధికారం అధ్యక్షునికి ఉండరాదనిరి. తరువాత సభ రేపటికి వాయిదా వేయబడినది.

గ్రాండ్‌ట్రంక్‌ఎక్స్‌ప్రెస్‌లో సాహసమైన చోరీ

తప్పించుకుపోయిన దొంగ పట్టుబడుట

సూళ్ళూరుపేట, నవంబరు 6: నిన్న తెల్లవారుఝామున, ఢిల్లీనుండి చెన్నపట్నం వెళ్లెడి గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్, ఈవూరి స్టేషన్లో ఆగినప్పుడు కె. ఎస్. వెంకటాచలపతి అనే వానితాలూకు ఒక పెట్టెను ఎవరో ఎత్తుకుపోయిరి. ఆ పెట్టెలో రూ. 3000/-ల విలువగలనగలు, రొఖ్ఖము, నోట్లుగలవట. దొంగపెట్టె తీసుకొని బండిదిగిపోతూండగా వెంకటాచలపతి బండిదిగి కేకలువేసెను కాని, స్టేషనులో పోలీసులెవ్వరు లేనందున దొంగ అప్పుడు పట్టుపడలేదు. తర్వాత దొంగను గుర్తించగలమన్న ఇద్దరు రైల్వే పోర్టర్లతోడ్పాటుతోను, ఈ వూరి వారైన నాదెళ్ల వేణునాయుడు మొదలైనవారి సహాయముతోను పోలీసువారు కొళ్లమిట్టలోని వాయిలూరి రాజగోపాల్‌రెడ్డి అరెస్టు చేసిరి. ఆ సమీపపు పొలములో అతడు పాతిపెట్టిన పెట్టెనుకూడ తీసి స్వాధీన పరచుకొనిరి. మరొక వ్రవాని వద్ద కొంత సొమ్ము పట్టుకొనిరి. ఇంతవరకు మొత్తము రూ. 2600/-ల సొమ్ము దొరికినది. ఇంకను దర్యాప్తు జరుగుచున్నది.

మొహరం శెలవు తేదీ మార్పు

చెన్నపట్నం, నవం 8: మొహరం పండుగకు సెలవు తేదీ 12 నుండి 13 వ తేదీకి మార్చినట్లు మద్రాసు ప్రభుత్వం ప్రకటించుచున్నది.

రైలుక్రిందపడి విద్యార్థి మరణం

రేపల్లె, నవంబరు 8: పి. వి. నాగేశ్వరరావు అనే 15 ఏండ్ల, హైస్కూలు విద్యార్థి ఇచ్చటికి సమీపంలో రైలు కదులుచుండగా ఎక్కపోయి, కాలుజారి రైలుక్రిందపడెను. కాళ్లు, చేతులు తెగి, తల పగిలినది. వెంటనే ఆస్పత్రికి తీసుకొని వచ్చిరి. కాని అతడు ఆస్పత్రిలో మరణించెను.

గాంధిహత్యకేసు

గాడ్సే వాఙ్మూలములో అసంగతములైన వాక్యములు

నమోదు చేయుటకు దప్తారీ ఆక్షేపణ

న్యూఢిల్లీ నవంబరు 8: గాడ్సే తన వాఙ్మూలము చదువుటకు 5 గంటలు పుచ్చుకొనెను. గంటగంటకు అతడు కొంచెము విశ్రాంతి పుచ్చుకొని కొద్దిగా నీరు త్రాగుచుండెను. తన కంఠమును సరిచేసికొనుటకు అతడు లవంగములుగూడ నములుచుండెను. "అఖండభారత్ అమర్ రహే" వందేమాతరం అను వాక్యములతో అతడు తన వాఙ్మూలమును పూర్తిచేసెను. దప్తారీ ఆక్షేపణ

వాఙ్మూలములో అసందర్భములైన భాగము లున్నవని, వానినికోర్టువారు రికార్డులోనికెక్కించుట విధికాదని గాడ్సే వాఙ్మూలమును పూర్తిచేసిన తరువాత దప్తారీగారు కోర్టువారికి తెలిపిరి. ప్రస్తుత ప్రభుత్వ విధానము ముస్లిముల యెడల అక్రమముగా అభిమానము చూపున దనుట చేత దానియెడల తనకు గౌరవము లేదను వాక్యముగూర్చి దప్తారీగారు ప్రత్యేకముగా ప్రస్తావించిరి.

న్యాయమూర్తి: కొన్ని భాగములు చదువకుండా నే వానిని యెట్లు అపగలను. ఆభాగములు మీకు అసంగత మైనవి కావచ్చును. అతనికవి సంగతమైనవే కావచ్చును: వ్రాత పూర్వకమగు వాఙ్మూలములో కొన్నిభాగములు అతడు చదువకుండా నేనుచేయజాలను. సం॥ రా॥ములలో ముఖ్యమైన కేసులలో వ్రాత పూర్వకములగు వాఙ్మూలములు యెల్లప్పుడు గాలింపబడుచునే యున్నవి.

దప్తారీ: ఆర్యా, అసంగతములైన భాగములను రికార్డులో చేర్చరాదు, అవసరమైన యెడల నేను కోర్టువారి నిర్ణయమును ఉదాహరించెదను"

అని దప్తారీగారు చెప్పి అలహాబాదు హైకోర్టు నిర్ణయమును చదువనారంభించిరి.

"లేపు కోర్టు తీర్పుల నన్నిటిని నా యెదుట నుంచవలసినది. అప్పటి నేను మీ ఆక్షేపణలను విచారించెదను అనికోర్టువారు దప్తారీగారితో చెప్పిరి.

విచారణ రేపటివరకు వాయిదా పడినది.

పత్రికాపతినిధులకు గాడ్సే విజ్ఞప్తి

న్యూఢిల్లీ, నవంబరు 8: గాంధి హత్య కేసును విచారించుచున్న ప్రత్యేకజడ్జి ఆత్మచరణ్ న్యాయస్థానములో నేడు నాథూరాంవినాయక్ గాడ్సే 93పుటలుగల సుదీర్ఘ వాఙ్మూలమును నేడు చదివెను. న్యాయస్థానమునకు అనేకమంది ప్రేక్షకులు హాజరైరి.

న్యాయమూర్తి ఆత్మచరణ్ నాథూరాం గాడ్సేను ఈవిధముగ ప్రశ్నించెను. "ప్రాశిక్యూషనుతరపు సాక్ష్యమంతా విన్నారు. గనుక, ఇక ఏ కేమైనను చెప్పదలచిరా?"

గాడ్సే: లిఖిత వాఙ్మూలము నొకదానిని ఇవ్వదలచినాను. లిఖిత వాఙ్మూలము నిచ్చుటకు న్యాయశాస్త్రము సమ్మతించదని ప్రాసిక్యూషన్ తరపున ప్రధాన న్యాయవాది దప్తారీ అనెను.

అయినను వాఙ్మూలమును చదువవలసినదని న్యాయమూర్తి గాడ్సేను కోరిరి. అంతట గాడ్సే, తన వాఙ్మూలమును పూర్తిగా ప్రకటించినను, సంక్షిప్తముగ ప్రకటించినను, తప్పుగామాత్రము ప్రకటించవద్దని పత్రికా ప్రతినిధులకు విజ్ఞప్తి చేసెను.

ముద్దాయి ఇట్టి విజ్ఞప్తి చేయుటకు వీలులేదని దప్తారీగారు అభ్యంతర పెట్టిరి. ముద్దాయి తన వాఙ్మూలమును న్యాయస్థానమునకు చేయుచున్నాడుగాని, బహిరంగసభలో ఉపన్యసించుట లేదని దప్తారీ గారు తమ అభ్యంతరమును బలపరుచుకొనిరి. "న్యాయస్థానమున ముద్దాయి ఇట్టి విజ్ఞప్తి చేయరాదని నిరుత్సాహపరచవలసినదని కోర్టువారిని కోరుచున్నాను."

నాథూరాం గాడ్సే అంతట తన దీర్ఘ వాఙ్మూలమును చదువ నారంభించి, ఇందులో అయిదు అధ్యాయములు వున్నవనెను; తొలి అధ్యాయము కుట్ర ఆరోపణకు సంబంధించినదనీ, అందుచేత తన న్యాయవాదిచేత దానిని చదివించుటకు అనుమతి ఇవ్వవలసినదనీ కోరెను. కోర్టువారు ఇందుకు సమ్మతించనందున గాడ్సే స్వయముగ చదివెను.

న్యూఢిల్లీ, నవంబరు 9: నాథూరాం వినాయక్ గోడ్సే వాఙ్మూలములోని అసందర్భ భాగములు రికార్డు చేయరాదని ప్రాసిక్యూషను న్యాయవాది పెట్టిన అభ్యంతరమును జడ్జి త్రోసివేసెను.

జడ్జివేసిన ప్రశ్నలకు సమాధానముగా గోడ్సే ఈ క్రింది విషయములను చెప్పెను:

జనవరి 14 సాయంకాలము హిందూ మహాసభ ఆఫీసు (దాదరు)కు బడ్గే రెండు గన్ కాటన్ దిమ్మలునూ అయిదు చేతిబాంబులను తీసుకురావలసినదని గోడ్సే ఆప్టేలు చెప్పినమాట అబద్ధము. గోడ్సే తన జీవితభీమాపట్టాలకు రెంటికి ఆప్టే భార్యనూ, గోపాల్ గాడ్సే భార్యనూ వారసులుగా జనవరి 10, 14 తేదీన ఉదహరించిన మాటనిజము. జనవరి 14 న గోడ్సే ఆప్టేలు పూనానుంచి దాదరుకు మిస్ మోడక్ వెంట ప్రయాణించినదియు, ఆమె తన అన్నగారి జీపుకారులో వారిద్దరినీ సావర్కరు ఇంటిఎదుట దింపినదియు యథార్థము. జనవరి 14 న గాడ్సేఆప్టేలు హిందూమహాసభా భవనమువద్ద బడ్గేనూ అతని నౌకరును కలిసికొని, బడ్గేవద్దనుండి ఆప్టే చేతిబాంబులు వగైరాలు పుచ్చుకొని సావర్కారు ఇంటిలోనికి వెళ్లి, గోడ్సే మరి అయిదునిమిషములకు చేతిబాంబుల సంచీతో బయటికి వచ్చినది అసత్యము. ఆటుపిమ్మటబడ్గేతో గోడ్సే ఆప్టేలు భూలేశ్వర్‌లోని దీక్షిత్ మహారాజు ఇంటికి వెళ్లి అక్కడ చేతిబాంబుల సంచిఉంచినదియు అసత్యమే.

జనవరి 14న గోడ్సేకు దాదరు హిందూ మహాసభా భవనమువద్ద కొంతడబ్బు ఇచ్చినదియు, గోడ్సే బంధో భానుకు 50 రూపాయలు ఇచ్చినదియు నిజమే. కాని బడ్గే, అతని నౌకరు ఖర్చులకుగాను గోడ్సే 10 రూపాయలు ఇచ్చిన మాట అబద్ధం.

గ్వాలియరు హిందూ మహాసభపై నిషేధము తొలగించ వలెను

హిందూ మహాసభ కార్యవర్గ తీర్మానము

న్యూఢిల్లీ, నవంబరు 8: గ్వాలియరు సంస్థాన హిందూమహాసభపై నిషేధమును తొలగించవలెననియు, గత అక్టోబరు 26 న విడుదలచేయబడి, పంజాబు రక్షణ చట్టము క్రింద తిరిగి వెంటనే అరెస్టుచేయబడిన అఖిలభారత హిందూమహాసభ కార్యదర్శి వి. జి. దేశపాండేను వదలివేయవలెననియు బీహారురాష్ట్ర హిందు మహాసభాసభ్యుడు సీతారామ ఖేర్కాను మాంఘీరు, బక్సరు జైళ్లలో సరిగాచూడక బాధలుపెట్టుట గర్హనీయమనియు హిందూ మహాసభ కార్యవర్గము తీర్మానించెను.

హిందువుడనని చెప్పుకొనుచు, సింధు సముద్రముల మధ్యగల భరతవర్షమును తన పవిత్ర పితృభూమిగా భావించువాడు హిందువుడని నిర్వచించుచు మతిరెక తీర్మానము చేయబడెను. మహాసభ రాజకీయ కార్యకలాపములలో హిందువులు కానివారికి స్థానము లేకుండునట్లు మహాసభ చూడవలెను. సైనికార్హత గలవారు విధిగా సైనికశిక్షణ పొందునట్లు ప్రభుత్వము చూడవలెను. అని కార్యవర్గము తీర్మానములు చేసెను.

అధ్యక్షుడు భోపట్కరులోకూడా అశుతోష్‌లాహిరీ, అర్. ఎన్. మాండలిక్, రామనాథ్ కాలియా, దేవేంద్రనాథ్ ముఖర్జీ, మహంతు దిగ్విజయనాథజీ, పండిత రామకృష్ణపాండే, లాలా నారాయణదత్తు మొదలగువారు సమావేశములో పాల్గొనిరి.

ఉత్తర విశాఖజిల్లా కాంగ్రెసు కార్యవర్గ తీర్మానాలు

చికాకోల్, నవంబరు 4: ఉత్తర విశాఖ జిల్లా కాంగ్రెసు కార్యవర్గ అత్యవసర సమావేశము మొన్న నిచ్చట గౌతు లచ్చన్న గారిఅధ్యక్షతను జరిగెను. ఆంధ్ర కాళిదాస, కళాప్రపూర్ణ శ్రీ త్రిపురాన వెంకట సూర్యప్రసాదరాయ కవిగారి మరణమునకు సంతాపము వెల్లడించి, వారి కుటుంబమునకు సానుభూతిని తెలియజేస్తూ ఒక తీర్మానము, రాష్ట్రపతిగా ఎన్నిక అయినందుకు డాక్టరు భోగరాజు పట్టాభి సీతారామయ్యగారిని అభినందించుచూ ఒక తీర్మానము చేసిరి. ఈ నెలలో రంగా, నెహ్రూ, పట్టాభిగార్ల జన్మదినోత్సవములు జరుపవలెనని ఆధీన సోదర సంఘములను కోరుచూ ఒక తీర్మానము చేసిరి.

ఫోర్టు సెంటు జార్జి గెజిటును, ఇతర ప్రజోపయోగకర శాసనములను ప్రకటించు పుస్తకములను జిల్లా కాంగ్రెసు సంఘములకు పంపించవలెనని ప్రభుత్వము వారిని కోరిరి.

శిస్తు తగ్గింపురేట్లు నిర్ణయమయేవరకు 1357, 1358 ఫసలీల శిస్తువసూళ్లు, నిలువు పంటల జప్తులు ఆపుచేయించవలెనని ప్రభుత్వాన్ని కోరిరి. ఉప్పు ఎగుమతి విషయములో రాష్ట్రాలమధ్య రవాణాకు ప్రస్తుతమున్న ఆంక్షలను తొలగించవలెనని ఆహార, సివిల్ సప్లయిలశాఖల మంత్రులను కోరిరి. నౌపడా ఉప్పు గల్లీ యజమానులకు, రైతు కూలీలకు ఏర్పడిన వివాదముల సందర్భమున రంగాగారి తీర్పు ననుసరించి 1951 సంవత్సరం సరికి గరిసెకు 55 రూపాయిలు వచ్చునటుల, ఈ నాటినుండి నాలుగు సంవత్సరములలో నాలుగు వాయిదాలుగా హెచ్చించుటకుగాను, వెంటనే అమలు పెట్టవలసిందిగా యజమానులను కోరుతూ, తీర్మానించిరి.

పాకిస్థాన్ అభ్యుదయానికి మూలం హిందూ ముస్లిం సౌభ్రాతృత్వమే

తూర్పుబెంగాల్ ప్రధాని ధర్మ పన్నాలు

ఢక్కా, నవంబర్ 8: "హిందూ, ముస్లింప్రజల పరస్పర సౌభ్రాతృత్వంపైనే, పాకిస్థాన్ అభ్యుదయం ఆధారపడివున్నది. పాకిస్థాన్ ఇస్లామిక్ రాజ్యమని ప్రకటించినంతమాత్రమున, ముస్లిమేతర ప్రజావర్గములయెడ పక్షపాతము చూపబడునని అగ్గముగాదు. పాకిస్థాన్ ఇస్లామిక్ రాజ్యగుని హిందువులెంతమాత్రము భయపడ నవసరము లేదు. పాకిస్థాన్‌నుండి అసంఖ్యముగా వలస పోవుటకుతగినసాకుగాకూడా యెంచరాదు అని తూర్పుబెంగాల్ ప్రధాని నూరుల్ అమీన్ నేడు వైజ్ఞానికమహాసభలో ప్రసంగించుచూ నుడివెను. ఈమహాసభ, కీ॥ శే॥ బాబూ త్రైలోక్యనాథదాస్ స్మారకార్థం రమణమిలిన్ సంఘంవారు యేర్పాటుచేసిరి. ఈ సంఘమును త్రైలోక్యనాథదాసే స్థాపించెను.

"ఇస్లామిక్ ధర్మసూత్రముల ననుసరించి, వివిధవర్గములవారికి సమానహక్కులు, సమాన అవకాశములు, కల్పించవలెనను లక్ష్యమే పాకిస్తాన్ విధానమునకు పునాది. హిందువులు ముస్లింలు పరస్పరం అర్థం చేసుకొని, అన్యోన్యప్రేమను పెంపొందించుకొనవలెను. అప్పుడే పాకిస్తాన్ అభ్యుదయకరమైన శక్తివంతమైన రాజ్యం కాగలదు. ప్రపంచంలో పాకిస్తాన్ ఆదర్శప్రాయమైన రాజ్యం కావలెనంటె, జాతీయైక్యతను మనము స్థాపించవలెను" అని నూరుల్ అమీన్ అనెను.

పడమటి బెంగాల్ ప్రధాని ప్రకటన

తూర్పుబెంగాల్‌లో హిందువులు జీవించుటకు అనువైన పరిస్థితులను కల్పించుటకు తగిన చర్యలను ప్రభుత్వం గైకొనుచున్నదని పడమటి బెంగాల్ ప్రధాని బి. సి. రాయ్ నేడు పత్రికాప్రతినిధుల సమావేశములో ప్రకటించెను. పాకిస్తాన్ ప్రధాని లియాఖత్ అలీ ఖాన్ త్వరలోనే ఢక్కా రానునుటచే, తూర్పు బెంగాల్ ప్రస్తుత రాజకీయ పరిస్థితి ఆయన మనస్సుకెక్కవట్లుపడుచున్నదని రాయ్ అనెను.

తూర్పు బెంగాల్‌లో భారత ప్రభుత్వం డిప్యూటీ హైకమీషనర్‌ను నియమించుటవల్ల, అల్పసంఖ్యాకులకు కొంత స్థయిర్యం కలుగగలదని, పశ్చిమ బెంగాల్‌కు వలస నిలచిపోగలదని రాయ్ తెలిపెను.

ఇంతవరకు తూర్పు బెంగాల్‌నుంచి పడమటి బెంగాల్‌కు 15 లక్షలమంది వలస వచ్చిరని, వీరేకాక లెక్కకురానివారెందరో కూడా వలస వచ్చిరని, యీనాడు మొత్తం పశ్చిమ బెంగాల్ 2 లక్షలమంది కాందిశీకులకు, ధనరూపేణాగాని వస్తురూపేణాగాని నెలకు 25 లక్షల రూపాయల సహాయం ప్రభుత్వం అందచేయుచున్నదని, యీ విధంగా యెంతోకాలం సహాయం చేయడం దుస్తరమని రాయ్ అనెను.

ఏలూరులో కమ్యూనిస్టుఅరెస్టు

నవంబరు 7: స్థానికపోలీసువారు గత రాత్రి మూరంపూడి రంగయ్య, గుత్తికొండ శ్రీరాములు, లచ్చిరెడ్డి శ్రీరాములు, గొల్ల రాములు అను కమ్యూనిస్టులను, ఆక్షేపణీయములగు కరపత్రములు పంచుట, వాల్ పోస్టర్లు అంటించుట చేయుచుండగా పట్టుకొని అరెస్టుచేసిరి. వీరందరిపై 18 (1) ప్రెస్ ఆక్టుక్రింద కేసు దాఖలుచేయబడెను.

భీమవరం

నవంబరు 6: నరసాపురంరేంజిసర్కిల్ ఇన్‌స్పెక్టరుగారు జిల్లా పోలీసు స్పెషల్ సబుయిన్స్పెక్టర్లతోను వీరవాసరం పోలీసు సబ్‌యిన్స్పెక్టరు తోను, కొంత పోలీసు సిబ్బందితోను వాలమర్రు గ్రామం ముట్టడించి ఉద్దిరాజు సత్యనారాయణరాజు, ఉద్దిరాజు వేంకట్రాజు, క. భీమయ్య, ఉ. పుల్లంరాజు, యన్ సివయ్య యమ్. సూరయ్య, డి. మసూంకాళి, సి. హెచ్. సంగారాజు, అను కమ్యూనిస్టులను అరెస్టు చేసిరి. (స్వ. వి.)

రాయపేట సైట్సు గోడులో కమ్యూనిస్టు మెస్సును పోలీసువారు సోదాచేసి దొరస్వామినాదరు, పి. గణేశను అను యిరువురిని అరెస్టుచేసి, కొన్ని కాగితాలు తీసుకొనిరి.

పొన్నూరు పంచాయితీ బోర్డుకు చాల కాలం చైర్మన్‌గా వుండిన శ్రీ దావులూరు పట్టాభిరామయ్య పంతులుగారు అక్టోబరు 26 వ తేదీ రాత్రి చనిపోయిరి. (స్వ.వి.)

గుంటూరు జిల్లా పత్రికా రచయితల సమావేశము నిడుబ్రోలులో నవంబరు 14న జరుగునని ఆహ్వాన సంఘమువారు తెలియజేయుచున్నారు.

నా ఆల్బం నుండి ఒక పుట!

ఫోటోగ్రాఫరు ఆల్బములో మంచి పుటకు కావలసిన వస్తువు లేమిటి?
అవి స్వల్పమైనవి, సులభముగ లభించును.
మొదటిది ఒక గెవార్టు రోల్ ఫిలిం లేక ప్లేటు
రెండవది ఒక గెవార్టు పేపరు.



అలయిడ్ ఫొటోగ్రాఫిక్సు లిమిటెడ్

ఇండియాకు సోల్ ఏజంట్లు: బొంబాయి — కలకత్తా — మదరాసు

స్థాపన 1906

నేషనల్ ఇండియన్ లైఫ్ ఇన్సురెన్సు కంపెనీ, లిమిటెడ్

హెడ్ ఆఫీసు: 8 లాల్‌బజారు, మర్కంటైల్ బిల్డింగ్సు, కలకత్తా.

బెజవాడ ఆఫీసు: వినెంటురోడు, బెజవాడ. మద్రాసుఆఫీసు: 334 తంబుచెట్టివీధి, జి.టి.మద్రాసు.
ట్యూటికొరిన్ ఆఫీసు: 233 గ్రేట్‌కాటన్‌రోడు, ట్యూటికొరిన్.
హైదరాబాద్ ఆఫీసు: 1101 సుల్తాన్‌బజార్ హైదరాబాద్ (దక్కన్.)
మధుర ఆఫీసు: వెస్టుటవర్ స్ట్రీట్, మధుర.

క్రొత్త EVEREADY బ్యాటరీ
TRADE-MARK

నేషనల్ కార్బన్ కంపెనీలో తయారైనవి

గంటల పంచాంగం

సర్వధారి సం॥ కార్తీక శు॥ నవమి 1948 సం॥ నవంబరు 10 బుధవారం
బు॥ నవమి ప 1-56 శత తె 4-88 వర్జ్యం ప 9-44 ల11-8? ట.
శు॥ దశమి నవంబరు 11 గురువారం
గు॥ దశమి సా 4-31 పూభా 24-0 వర్జ్యం ప 11-51 ల 1 38 ట.

ఆంధ్రపత్రిక
సర్వధారి సం॥ కార్తీక శు॥ నవమి బుధవారం.

భాషా రాష్ట్రములు ప్రధాని ప్రసంగము

భారత రాజ్యాంగ నిర్మాణము కామనువెల్తుతో సంబంధము, అన్యోన్యము న కావని, పరిషత్తు ప్రథమమున ఆమోదించిన లక్ష్య తీర్మానమే భారతరాజ్యాంగ రాజకీయ లక్ష్యముగ నుండగలదని భారతప్రధాని పండిత నెహ్రూ చేసిన వివరణ సర్వత్ర సంతృప్తి నివ్వగలదు. కామనువెల్తుతో ఏ విధమైన సంబంధ ముండవలె ననునదికూడ నిర్ణయించవలసినది పరిషత్తే అయినప్పటికీ ఆ అంశమును వేరుగ పర్యాలోచించవలెను గాని రాజ్యాంగ స్వరూపముతో ముడిపెట్ట నవసరము లేదు. తాను లండను సభలో ఏ విధమైన మాట ఇవ్వ లేదనిసర్వము పరిషత్తే నిర్ణయించవలసి యున్నదని పండిత నెహ్రూ చెప్పెను. కాని ఆ విషయమ్మున ఆయన అభిప్రాయమెట్టిదో తెలిసికొన దేశము నందు ఆసక్తి లేకపోలేదు. ప్రస్తుతముకాక అసలు ఆ అంశము చర్చకువచ్చి, నిర్ణయము చేయవలసి వచ్చినపుడు తన అభిప్రాయము చెప్పగలనని వాగ్దానము చేసెను. ఈ లోపున పరిషత్తు రాజ్యాంగము సాయిదాపైన తన దృష్టిని కేంద్రీకరించవలసి యున్నది.

కామనువెల్తుతో సంబంధ ప్రశ్నను పైవిధముగ చర్చారంగమునుండి చాకచక్యముగ తప్పించెను. ఆ సందర్భమున ప్రస్తుతము విశేషవాదములు, విమర్శలు రాకపోవచ్చును. జాతీయభాష విషయమున త్వరపడి నిర్ణయమునకు రావలదని, సహనముతో వ్యవహరించవలసినదను విజ్ఞప్తికూడ మన్ననపొందవచ్చును. పరిషత్తు సమావేశము ఆరంభమైన రోజున హిందీని తక్షణము జాతీయభాషగా నిర్ణయించవలెనని సూచనచేసిన టి. టి. కృష్ణమాచార్యులుగా రిచ్చిన నిశితసమాధానము, తరువాత రెండురోజులకు పరిషత్తులోని దక్షిణభారత ప్రతినిధులు, అనంతశయనం అయ్యంగారి, అధ్యక్షతను సమావేశమై చేసిన తీర్మానము, అందరి మనస్సులకు పట్టియుండవలెను.

కాని సత్వర భాషారాష్ట్ర నిర్మాణ సమస్యపట్ల ప్రధాని నెహ్రూ వెల్లిబుచ్చిన అభిప్రాయములు, జాతీయభాషనుగురించి, కామనువెల్తుతో సంబంధమును గురించి వెలిబుచ్చిన అభిప్రాయము లంత సులభముగ అంగీకరింపబడజాలవు. అంతేకాక, భాషారాష్ట్ర నిర్మాణమును వాంఛించుచున్న వారికి కొంత కినుక కలిగి విమర్శకు దిగిన ఆశ్చర్యపడ నవసరము లేదు. భాషా రాష్ట్ర నిర్మాణమునకు ఇది అదనుకాదని ఈ మధ్య సర్దారు వల్లభాయిపటేలుగారు పదేపదే నిష్కర్షగ చెప్పుచూ వచ్చిరి. ప్రధాని నెహ్రూ అంత నిష్కర్షగ చెప్పలేదుగాని, తన సహజ మధుర ధోరణిలో అదేవిధముగ తెలిపెను. "మన భవిష్యత్తుద్రష్టా ఈసమస్యముఖ్యమైన దేఅయినప్పటికీ, నేను తక్షణము తేల్చుకోవలసినంత అవసరము లేదు. దీనికి సంబంధించిన అన్ని విషయములను తీరికగా, పాండిత్య ప్రకర్షతోకూడిన చర్చల ద్వారా తేల్చుకొనవలసిన సమస్య. దాని విషయమున దురదృష్టవశాత్తు ఉద్రేకములు ఆవేశములు ఉత్పన్నమగుచున్నవి. కాబట్టి తమకు తగిన సమయమని తోచినపుడు ఈ అంశమును గురించి ఆలోచించవలెనని ఈ సభవారిని కోరుచున్నాను. అంతేకాని, ఆవేశములు, ఉద్రేకములు వ్యాపించిన ఈ సమయములో కాక అసలు సమయము వచ్చినపుడు ఆలోచించవలెననికోరుచున్నాను. రాజ్యాంగములో ప్రధానవిషయములు తేలినపిమ్మట దేశములో ఎక్కువ స్థిరత్వము ఏర్పడిన పిమ్మట ఇంతకన్న మంచి వాతావరణంలో దానిని పరిష్కరింపవచ్చును.'' అని ప్రధానినెహ్రూ తెలిపెను. ఆయన ఈ విధముగ తెలుపుటవల్ల నూతన రాజ్యాంగముతోపాటు భాషారాష్ట్ర నిర్మాణము జరుగవలెనను కొండంత ఆశతోనున్న వారికి తీరని ఆశాభంగము కలుగునుటనిక్కము. ఇంత సుదీర్ఘముగ ఆయన ప్రసంగించినప్పటికీ ఎందువల్ల ఇది అదనుకాదో తెలుపలేదు. ఆయనకు కనుపించిన ఉద్రేకములు అసలు సమస్య పరిష్కరింప వెనుకాడుచుండుట మూలముననే ఉద్భవిల్లుచున్నవి కాని వేరు కారణమువల్ల కాదు. అవి నమసిపోవుటకు సమస్యా పరిష్కారమే నివారణోపాయము. వాస్తవమునకు పండిత నెహ్రూజీ ఉపన్యాసము ఆ ఉద్రేకములు, అలజడి ఎక్కువగుటకే ఉపకరించునేమో చెప్పుట కష్టము. పరిషత్తుకు భాషారాష్ట్ర విచారణ సంఘము తమ నివేదికను కొద్ది రోజులలో సమర్పింప నున్నపుడు, అంతకుముందే ప్రధాని ఈ విధముగ ఉపన్యసించుట, అదివరకే, విముఖముగ నున్నదనిన పరిశీలనా సంఘమునకు మరింత ప్రోద్బల కారణము కాగలదు. "తీరికగా పాండిత్యబద్ధమైన చర్చను సాగించి తేల్చుకొనవలె. ననుటలో'' పండితుని భావము గోచరమగుటలేదు. 30 సం॥ములుగ ఈ సమస్య చర్చింపబడుతూ, కాంగ్రెసుఆమోదమును పొందియుండగా, ఇపుడు పండితుల చర్చవల్ల తేలవలసినదేమిటో? అతి పాండిత్యముకలవారు వాస్తవిక దృష్టి లేక, వ్యవహరించుదురనునది అందరెరిగిన సత్యము. భాషారాష్ట్రనిర్మాణమునకు తాము కట్టుబడితిమని అవి తప్పదని ఆయన అంగీకరించెను. కాని అది ప్రస్తుతము, అంత ప్రాధాన్యమైనది కాదనుట మాత్రము విచిత్రము. రాష్ట్ర నిర్మాణమునకు భాష అనునది ముఖ్యమైనను, అదిమాత్రము చాలదని, భౌగోళిక, సాంస్కృతిక, ఆర్థికముగా సమన్వయించి ప్రజల ఇచ్ఛను గమనించుట అవసరమని చెప్పెను. ఇంతవరకు రాష్ట్రములుగా చేయవలెనని ప్రాంతములకు తాము పేర్కొనిన లక్షణములు లేవా? పండిత చర్చ ఇవన్నీ తెలిసికొని నిరూపించుటకే నేమో? పండిత నెహ్రూ మొదలైన అగ్రనాయకులు ఇదింత అవసరమైన సమస్య కాదని, ఏ కారణములను పురస్కరించుకొని దానిని వాయిదావేశు దలచిరో, వాయిదా వేయుటవల్ల ఆ కారణములు మరింత తీవ్రము కాగలవు. పరిషత్తు సభ్యులు ఆయన మాటను శిరసావహించి భాషా రాష్ట్ర నిర్మాణమును వాయిదావేయుట కంగీకరింపవచ్చును గాని, ప్రజలు అందుకు అంగీకరింపరని, ఆందోళన మరింత తీవ్రము కాగలదని చెప్పవలెను. సరిహద్దుల సమస్య అనాంతరముగ పరిణమించునని భయముండిన అది అనవసరము. కారణము, పున్యవర్తి తీర్పును అందరు అంగీకరించెదరు.

ఫ్రెంచి శాసనసభ ఎగువసభ ఎన్నికలు

డిగాల్ పక్షవిజయం: దాని పర్యవసానం

పారిస్, నవంబరు 8: ఫ్రెంచి పార్లమెంటులోని ఎగువసభలోని 269 స్థానాలకు జరిగినపోటీలో ఇంతవరకు 268 స్థానాల ఫలితాలు తెలిసినవి. జనరల్ డిగాల్ పక్షమైన 'రాలీ ఆఫ్ ది ఫ్రెంచ్ పీపుల్', అతని అభిమానులూ కలిసి 114 స్థానాలను గెలిచిరి. కమ్యూనిస్టులకు 16 స్థానాలు మాత్రం వచ్చినవి. ఎగువసభకు ఇంకా 51 మందిని ఫ్రెంచి యూనియన్‌కు చెందిన విదేశములనుండి ఎన్నుకోవలసి వున్నది. ఎగువసభ తమ అధ్యక్షుని ఎన్నుకొనుటకై వచ్చేవారం సమావేశమైనప్పుడు తీవ్ర మితవాదుడైన డిగోల్ పక్షానికి, ప్రతివాదుల, మితవాదుల సంయుక్త వర్గాలకూ తీవ్ర సంఘర్షణ జరుగగలదని డిగోల్ పక్షపత్రిక 'ప్రాన్స్ స్వార్' నేడు వ్రాసినది.

డిగోల్ పక్ష ప్రతినిధి అభ్యర్థులను నిలిపినా కొందరు. స్వతంత్ర అభ్యర్థులు కూడా అతన్ని సమర్థించి అవసరమైన సంఖ్యా బలం ఇవ్వగలరని భావించబడుతున్నది. దిగువ సభలో ప్రభుత్వ బిల్లులను పూర్తి సంఖ్యాబలం వస్తేనే తప్ప, ఎగువ సభ ఆ బిల్లులను నిలిపి వేసే అవకాశం ఉన్నది. ప్రస్తుత సోషలిస్టు ప్రభుత్వానికి దిగువసభలో అంత సంఖ్యాబలం ఉండటం అనుమానాస్పదమే.

కమ్యూనిస్టులకు ఎగువ సభలో స్థానాలు రాకపోయినంత మాత్రాన దేశంలో వారి ప్రాబల్యం తగ్గినదనటానికి వీలులేదు. ఎగువ సభాసభ్యులను ప్రజలు సరాసరి యెన్నుకొనకపోవటం దీనికొక ముఖ్యకారణమై ఉంటుంది. కమ్యూనిస్టుల బలం కార్మిక సంఘాలలో ఉన్నది. ప్రభుత్వం పైవారు జరుపుతున్న 'సమ్మెయుద్ధం' ఏమీ తగ్గినసూచన కనిపించటంలేదు.

ఎగువసభ అధ్యక్షునితో ప్రధాని సంప్రదింపులు

ఎగువసభ ఎన్నికలలో డిగోల్ పక్షం విజయం సంపాదించినదని తెలిసినవెంటనే ఫ్రెంచి ప్రధాని క్యూయిల్ ఎగువ సభ అధ్యక్షుడు న్యాయశాఖా మంత్రియైన అంద్రె మారీతో సంప్రదింపులుజరిపెను.

ఇండొనీషియాలో కొట్లాటలు

బటేవియా, నవంబరు 8: బటేవియాకు 50 మైళ్లదూరంలో డచ్చి రక్షకదళాలు కొందరు సాయుధులైన రిపబ్లికన్లతో నిన్న పోరాడినవనీ తత్ఫలితంగా 60 మంది రిపబ్లికన్లు, ఇద్దరు డచ్చి సైనికులు హతులైనారని డచ్చి సైనిక కార్యాలయం నేడు ప్రకటించినది. తూర్పుజావాలోనూ, మధ్యజావాలోనూ ఇంకా మరిమూడు ప్రాంతాలలో పోరాటం జరిగింది. మిలాంగ్ (తూర్పు జావా) కు దక్షిణంగా రిపబ్లికన్లు డచ్చివారి ప్రాంతంలోకి తిరిగి రహస్యంగా ప్రవేశించుచున్నారనీ, పశ్చిమ జావాలో రిపబ్లికన్లు ప్రజలను భయభీతులను చేయుచున్నారనీ డచ్చివారు ప్రకటించినారు.

ఈ కలహాలవలన డచ్చి విదేశాంగమంత్రి డా॥ స్టిక్కర్ కొంత రాయబారంకలించుటలేదని చెప్పుచున్నారు. రిపబ్లికన్ ప్రధాని డా॥ మహమ్మద్ హట్టాతో సంప్రదింపుల అనంతరం స్టిక్కర్ స్వదేశం వెళ్లనున్నాడు రాయబారవర్గంలోని మిగతా సభ్యులు సంప్రదింపులు కొనసాగించెదరు.

తూర్పు జావాలో రిపబ్లికన్ రక్షణ శ్రేణులను ఛేదించి సురగన్ పట్టణాన్ని తిరిగి ఆక్రమించుకున్న కమ్యూనిస్టులు పురోగమించుచున్నట్లు డచ్చి సైనిక కార్యాలయం తెలుపుచున్నది. లాహూ పర్వతానికి దక్షిణంగాకూడా కమ్యూనిస్టులు పురోగమించుచున్నారు.

షోబుల్లాఖాన్ హత్యా సందర్భంలో కాశింరజ్వీపై అభియోగం

హైదరాబాద్ మిలిటరీ ప్రభుత్వ నిశ్చయం

(స్వకీయ విలేఖరి)

హైదరాబాద్, నవంబరు 8: 'ఇమ్రోజ్' పత్రికా సంపాదకుడు షోబుల్లాఖాన్ హత్య సందర్భమున ఇత్తెహాదుల్ ముస్లిమీన్ అధ్యక్షుడు సయ్యద్, కాశింరజ్వీపై కేసు పెట్టుటకు హైదరాబాద్ సైనిక ప్రభుత్వం నిశ్చయించినట్లు విశ్వసనీయ వర్గముల ద్వారా తెలియవచ్చినది.

షోబుల్లాఖాన్ హత్య అభియోగం సందర్భమున అప్రూవరుగ మారిన 'ఏ' వార్డు జిల్లా మజ్లిస్ అధ్యక్షుడు కాదిర్ మొహియొద్దీన్ అడీర్‌నగర 5 వ మేజస్ట్రీటు ముందు ఇచ్చిన వాఙ్మూలములో ఈహత్యలో కాశింరజ్వీకి జోక్యమున్నట్లు తెలిపిన విషయం తెలిసినదే. అయితే న్యాయశాస్త్రరీత్యా యితర సాక్ష్యములేనిదే అప్రూవరుసాక్ష్యము నిలువనేరదు. కనక అధికారులు ఈవిషయమై ఇతరసాక్ష్యము కొరకు దర్యాప్తుచేయుచున్నారు. అరెస్టు చేయబడిన యితర వ్యక్తుల నుగురించిన దర్యాప్తు చురుకుగ జరుగుచున్నది. త్వరలో చార్జిషీట్లు దాఖలుచేయబడును.

సంస్థాన కాంగ్రెసు 'శుద్ధి కార్యక్రమం'

రాజెన్‌బాబు పట్టాభిగార్లకు విన్నపము

హైదరాబాద్, నవంబరు 8: నిజాం సంస్థాన కాంగ్రెస్ అవలంబిస్తున్న 'శుద్ధి కార్యక్రమము' మొదలు ఆందోళన వెలిపుచ్చుచును; కార్యవర్గమువారు 500 మంది ప్రతినిధులను కాంగ్రెస్‌నుండి వెడలగొట్టుట 'చాల ఉద్రేకమును, అనైక్యతను' కలిగించినదని తెల్పుచును సంస్థానకాంగ్రెసుకు చెందిన ఒక వర్గమువారు ప్రస్తుత రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్, నూతన రాష్ట్రపతి డాక్టర్ పట్టాభిగార్లకు ఒక విన్నపం పంపుకొనినట్లు తెలియవచ్చినది. నిజాం సంస్థాన కాంగ్రెసును 'సత్వరమే' భారత జాతీయ కాంగ్రెస్‌కు అనుబంధించుకొని, పరిస్థితి చక్కపెట్టవలెనని కూడ వారు కోరినట్లు తెలియవచ్చినది.

నిజాం సంస్థానకాంగ్రెస్ కార్యవర్గం ఇటీవల సమావేశమైనప్పుడు, కాంగ్రెస్ పోరాటములో పాల్గొనని కాంగ్రెస్ వ్యక్తులను, ఒక సంవత్సరంపాటు కాంగ్రెస్ కార్యకలాపాలలో పాల్గొనవుండా నిషేధించుటకు తీర్మానించినసంగతి తెలిసినదే.

సంజాయిషీకి గడువు పొడిగింపు

స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొనని కారణమున కాంగ్రెస్ నుంచి తొలగింపబడనున్న వారు తమ సంజాయిషీలను పంపుకొనవలసిన గడువును రామానందతీర్థగారు మరొక వారం పొడిగించిరి.

స్వామి జీ పర్యటన

స్వామిరామానందతీర్థ నేడు నల్గొండ జిల్లా పర్యటనార్థము వెళ్ళిరి. నవంబరు 10న తిరిగి వస్తారు. ఆ పిమ్మట వారు ఔరంగాబాదు జిల్లాలో హరిజన దేవాలయ ప్రవేశోద్యమమునకు ప్రారంభోత్సవము జరుపబోయెదరు.

హైదరాబాద్ సంస్థానంలోని కాంగ్రెస్‌వారందరు సంస్థాన కాంగ్రెస్‌లో చేరవలెనని సంస్థాన భారత కాంగ్రెస్ స్తవ సంఘ నిర్వాహక వర్గమువారు ఆదేశించిరి.

జె. ఎన్. చౌదరి పర్యటన

హైదరాబాద్ మిలిటరీ గవర్నర్ మేజర్ జనరల్ జయంత్‌నాథ్ చౌదరిగారు ఈనెల 12-న బయలుదేరి ఉత్తరజిల్లాలలో పర్యటన చేయనున్నారు.

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హైదరాబాద్‌శాఖవారు 22-వ తేదీన చౌదరిగారికి విందుచేసెదరు.

పాకిస్తాన్ రేడియో దుష్ప్రచారం

హైదరాబాద్ సంస్థానస్థితిగతుల గురించి అపోహలు కలిగించుటకు పాకిస్తాన్ రేడియో కావాలని దుష్ప్రచారం చేయుచున్నదని డాక్టర్ నజీర్ యార్‌జంగ్, ఎస్. ఎ. లతీఫ్, అక్బర్‌అలీఖాన్, నవాబ్ లియాకత్‌జంగ్ మిలిటరీ గవర్నరుకు సంయుక్తంగా ఒకలేఖ వ్రాసిరి.

నిజాంసాగరం కాల్వలద్వారా సాగు అభివృద్ధి

నిజాంసాగరం కాల్వలను సాగు అభివృద్ధికి, రాకపోకలకు వినియోగించు యోచన జరుగుచున్నదని నేడు అధికారరీత్యా ప్రకటితమైనది. నిజాంసాగరం హైదరాబాదుకు 100 మైళ్లదూరమున ఉన్నది. దీని విస్తీర్ణం 50 చ: మైళ్లు. భారతదేశంలో గల పెద్ద చెరువులలో ఇది ఒకటి. 16 ఏండ్లక్రితం ఇది పూర్తి అయినప్పుడు, 9 సంవత్సరములలో ఈ చెరువుకింద 2,50,000 ఎకరాలు సాగుబడికింద కి వచ్చునని అంచనా వేసిరి. ఇంతవరకూ అందులో సగం మేర మాత్రమే సాగుకిందకు వచ్చెను. ఇందుకు కారణములు పరిశీలించుటకు, అభివృద్ధి కార్యక్రమం త్వరగా జరుగునట్లు చర్యలు తీసికొనుటకు ప్రభుత్వము ఒకప్రత్యేకశాఖను ఏర్పాటుచేసెను. ఈశాఖ రైతులకు విత్తనాలు, ఎరువులు కూడ సప్లయిచేయును. ఈ చెరువు తొలూకు కాల్వలలో రాకపోకలు సాగించినట్లయిన వ్యవసాయ ఉత్పత్తి రవాణా సుకరమగును.

అరెస్టు

నాగపూరు, నవంబరు 8: హైదరాబాదునుండి విమానంలో, కరాచీ వెళ్లుమ, నిన్న నిచ్చటికి వచ్చిన ముగ్గురు పఠాన్లను స్థానిక సెక్యూరిటీ పోలీసులు నేడు విమానాశ్రయంలో నిర్బంధంలో నుంచిరి. వీరి విషయమై దర్యాప్తు జరుగుచున్నది.

పోలీసు అధికారుల అరెస్టు

మొన్న మొన్నటివరకూ మహబూబునగరంజిల్లా పోలీసు సూపరింటెండెంటుగ నున్న ఇహ్సాన్ రసూల్‌ను, ఇద్దరు సబిన్‌స్పెక్టర్లను, ఇద్దరు హెడ్ కానిస్టేబుల్సును ఇద్దరు కానిస్టేబుల్సును, అరెస్టు చేయుటకు సైనిక ప్రభుత్వం ఉత్తరువుచేసినది. వీరందరు పోలీసుశాఖ ఉద్యోగులు. సెప్టెంబరు 17 న మహబూబునగరం జైలులోని కమ్యూనిస్టు డి. వెన్యూ సి. ఆర్ శర్మను కాల్చిచంపిన సందర్భమున వీరిపై ఈ చర్య తీసికొనబడెను. ఆరోజున శర్మ జైలునుండి బయటికి తీసుకురాబడెనని అతడు తుపాకిగుండ్లచే మరణించివుండెనని ఆరోపింపబడినది. అప్పట్లో, అతనికి ఆ గాయములు భారతవిమానమునుండి తగిలెనని ఒక కథ ప్రచారము చేయబడెను. కాని దర్యాప్తులో, శర్మ చంపబడుటకు చాలముందుగనే ఆ విమానము వెళ్లిపోయెనని వెల్లడయ్యెను. ఈ పోలీసు ఉద్యోగులనందరిని మహబూబ్‌నగరం జైలులో నిర్బంధమునందుంచిరి. హత్యచేసిరని హత్యచేయుటకు కుట్రచేసిరని మేజస్ట్రేటుముందు చార్జిషీటు దాఖలుచేయబడెను. కేసు నిర్వహణకు ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటరును నియమించుచున్నారు.

చెన్నపట్నం పోలీసుకమీషనర్ పెర్సనల్ అసిస్టెంటుగ పనిచేసిన ఎన్. రంగాచారి హైదరాబాద్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫీసురిజిష్ట్రారుగా నియమింపబడెను.

హైదరాబాద్ ప్రధాన సివిల్ అధికారి దత్తప్రసన్న సదాశివభార్గవ్, పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ అన్నం వెంకట్రామపాత్రో నల్గొండ జిల్లాలో పర్యటన నిమిత్తం నేడు బయలుదేరివెళ్లిరి. 10 వ తేదీన వారు వరంగల్లు జిల్లాలో పర్యటించెదరు.

హైదరాబాద్ ప్రభుత్వ సమాచారశాఖ (మాలుంఅతే అమ్మా) అసిస్టెంటు డైరక్టరు మహమ్మద్ నామస్ ఆ ముఖ్య ఉద్యోగమునుండి సస్పెండు చేయబడి, వదిలివారలును అరెస్టు చేయబడెను. అతని నిప్పుడు హైదరాబాదు విడిచి పోనవెడి ఒప్పుదలవిూద విడుదలచేసిరి. కొన్నాళ్ళక్రితం సస్పెండు చేయబడిన హైడ్రోపవర్ స్కీమ్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీరు సయ్యద్ అబ్దుల్‌కాదిర్‌ను తిరిగి ఆ పదవికి నియమించినట్లు తెలిసినది.

పోలీసు చర్యల సందర్భములో చావబడిన, గాయపడిన సంస్థాన సైనికులపేర్ల, చిరునామాలు జాబితా ఒకటి త్వరలో ప్రచురింపబడునని మిలిటరీ గవర్నరు అనెను.

మహాత్ముని చరిత్ర

న్యూఢిల్లీ, నవంబరు 6: సుప్రసిద్ధ ఇటాలియన్ ప్రాచ్యవిజ్ఞాన విశారదుడు ప్రొ॥ టక్కి రచించిన గాంధి మహాత్ముని చరిత్ర రోములో ప్రచురించబడుచున్నది.

రాష్ట్రపతికి విందు

న్యూఢిల్లీ, నవంబరు 8: రాష్ట్రపతిగా ఎన్నుకోబడిన డా॥ పట్టాభి సీతారామయ్యగారికి నేటి సాయంకాలము కానిస్టిట్యూషను క్లబ్బువారు విందుచేసిరి. ఆహారమంత్రి, [illegible] జైరాందాస్ దౌలత్‌రామ్, శరణార్థులమంత్రి మోహన్లాలు సక్సేనా, ప్రధానికి సహాయమంత్రి సత్యనారాయణ సింహా, టంగుటూరిప్రకాశం, బాల్టోవాడ్ మొదలైన రాజ్యాంగ సభా సభ్యులు విందుకు వచ్చిరి.

రాయలసీమ అభివృద్ధికి ప్రభుత్వం చేయవలసిన పనులు

రాయలసీమ మహాజనసభ తీర్మానములు

అనంతపురం, నవంబరు 8: రాయలసీమ మహాజనసభ నిన్న సాయంత్రము 5 గంటలకు సమావేశమయ్యెను. తత్పూర్వమే బ్యాండు వాద్యములలోను, తమ్మెట్లతోను జయనినాదములతోను సభాధ్యక్షుని పురవీధులగుండా మోటారుపై ఊరేగించిరి. సభాస్థలి నాయకుల చిత్రపటములతోను రంగురంగుల తోరణములతోను అలంకృతమయ్యెను. చి॥ సౌ॥ టంగుటూరి సూర్యకుమారి జాతీయగీతా సంకీర్తనము చేసెను. సభా కార్యక్రమము జయప్రదముగా జరుగునట్లు ఆశీర్వదించుచు పెద్దలు పంపిన శుభసందేశములు శ్రీ డి. రామన్నగారు చదివిరి.

పి. తిమ్మారెడ్డిగారు ప్రసంగించుచు రాయలసీమయువకులు మహాత్ముని సందేశము వాడవాడకు పరివ్యాప్తి మొనర్చి, ఈ సీమను సస్యశ్యామల మొనర్చి తగిన ఆహారధాన్యోత్పత్తికి వసతులు గల్పించుకొనుటకు పట్టుదలతో పూనుకొనవలెనని ప్రబోధించుచు వివిధ సంఘము లేర్పరచి ప్రజాసామాన్యములో రాజకీయ చైతన్యం కల్గించవలెనో అది ప్రజాస్వామికము కావాలవలెనియు ఆ కార్యక్రమమున యువకులు పూనుకొందురని తమనమ్మకమనియు తెలిపి మరియొకరి నాయకత్వాన్ని ఓర్వలేని కొందరు, సభకు అంతరాయములు కల్పింప బూనుకొనుటను తీవ్రముగ గర్హించిరి.

తీర్మానములు

తర్వాత దిగువ తీర్మానములు చేయబడెను. భారత స్వాతంత్ర్య దాత, జాతిపిత అంతర్జాతీయ పూజ్యత నొందిన గాంధి మహాత్ముని మృతికి పరితపించుచూ సభా సదులందరూ గౌరవ సూచకముగా క్షణమాత్రము లేచి సంతాపము వెల్లడించిరి. పట్టాభి సీతారామయ్యగారు రాష్ట్రపతియైనందుకు ఈసభవారు పట్టాభిగారికి హృదయపూర్వక అభివందనములర్పించుచున్నారు.

నేడు రవిగాగారి జన్మదినోత్సవమగుటచే వారికి జోహారులర్పించుచు వారు చిరాయువులై దేశసేవచేయవలెనని ఈసభవారు ఆశీర్వదించుచున్నారు. ఈ 3 తీర్మానములను శ్రీ బాలిరెడ్డిగారు ప్రతిపాదించిరి.

తర్వాత శ్రీ పి. రామాచార్యులుగారు ప్రతిపాదించిన ఈ దిగువ తీర్మానములు అంగీకరించబడెను.

రాయలసీమ ఆర్థికాభ్యుదయ పరిశీలనకు నియమితులైన శ్రీ పి. వి. సుబ్బరావుగారి సూచనలను ప్రభుత్వమువారు పరిపూర్తిగా ప్రకటించి వానిని కార్యరూపములో నుంచవలెను.

రాయలసీమ నదరించుటకు ప్రాజెక్టులకంటె వేరు ఉపాయము లేదు గాన వెంటనే ప్రభుత్వము మేజరు, మైనరు ప్రాజెక్టులన్నిటినీ త్వరగా నిర్మించుటకు పూనుకొనవలెను.

చిరకాల జీవనాధారములైన చెరువులు గుంటలు మొదలగు నీటివసతులను తక్షణం రిపేరుచేయించి ధాన్యోత్పత్తికి దోహదమివ్వవలెను.

తుంగభద్రా ప్రాజెక్టు సంకుచితమై పోయినందున ఈజిల్లాలవారికి ఆశాభంగమైనది. వెంటనే హైలెవెల్ చానల్ నిర్మాణమునకు నిశ్చయించి ప్రజాందోళన తృప్తిపరచవలెను.

వ్యవసాయమునకేగాక కుటీర పరిశ్రమలకును, మైసూరునుండి విద్యుచ్ఛక్తి వెంటనే తెప్పించి సప్లయిచేయవలెను. అనుకొన్నరీతిగా తాడిపత్రిలో థర్మల్ స్టేషన్ నిర్మింపవలెను.

కుటీర పరిశ్రమాభివృద్ధికి పంచవర్ష ప్రణాళికను ఏర్పరచి లాభకరముగాని పరిశ్రమలకు ప్రభుత్వము సబ్సిడీలిచ్చి పోషించవలెను. పట్టుపరిశ్రమను ఈ జిల్లాలలో నెలకొల్పవలెను.

రాయలసీమ ఆర్థికాభివృద్ధికి పదికోట్ల రూపాయల ప్రత్యేకించి తర్వాత ఏడాదికొక కోటిరూపాయలుచేర్చి, శాశ్వత అభివృద్ధికి పూనుకోవలెనని ప్రభుత్వమును కోరుచున్నాము.

అనావృష్టి కారణముగా పంటలు పండనందున ఈ మండలములలో నిర్బంధధాన్య సేకరణకూడదు. రేషనింగు ప్రాంతములలో చౌకదార్లుండరాదు.

నూలు అవసరము బట్టల వర్తకులకు నైసెన్సులిచ్చి పంచిపెట్టవలెనను? ఈ సభ తీవ్రముగా నిరసించుచున్నది.

కంట్రోళ్లు రద్దుచేయవలెనని ఇదివరలో ప్రభుత్వము తీర్మానించియు, ధాన్యపుసరఫరా ఎక్కువ కారణమున మరల కంట్రోళ్లు విధింప బూనుకొనుటకు ఈ సభ అసమ్మతి ప్రకటించుచు వెంటనే అన్ని విధములగు కంట్రోళ్లు తొలగించి నిర్బంధ ధాన్యసేకరణ మానుకోవలెనని ప్రభుత్వమును కోరుచున్నాము.

తర్వాత భాషారాష్ట్ర నిర్మాణ తీర్మానము నీ క్రిందివిధముగా ప్రతిపాదించిరి:

"ఈ సభవారు భాషారాష్ట్ర నిర్మాణ సూత్రమును అంగీకరించుచున్నారు. ఇతర భాషారాష్ట్ర నిర్మాణములో నిక్లిష్ట సమస్యలు ఆంధ్రరాష్ట్ర నిర్మాణములో లేవు కావున ఆంధ్రరాష్ట్రోద్యమము 1913 నుండి సాగుచున్నందున ఇండియా గవర్నమెంటు (ప్రజాపరిషత్తు) వెంటనే ఆంధ్రరాష్ట్రమును ప్రత్యేకించవలెనని ఈ సభవారు కోరుచున్నారు.

రాయలసీమవారికి చేరువగానుండి ఎక్కువ ఉపయోగముగానున్న చెన్నపట్టణమును తమిళరాష్ట్రములో చేర్చవలెనని రాయలసీమ మహాసభా ప్రముఖులు రాష్ట్రనిర్మాణ విచారణ కమిషన్ ఎదుట ఇచ్చిన సాక్ష్యమును ఈ సభవారు ఖండించుచు చెన్నపట్టణమును ఆంధ్రరాష్ట్రములో నుంచుటో లేదా ప్రత్యేక స్వతంత్ర మండలముగా నుంచుటో జరుపవలసినదిగా సభవారు కోరుచున్నారు.

రాయలసీమ, ఉత్తరాంధ్రముల మధ్య నున్న సంశయములను మాన్పుకొనుటకై ఉభయపక్ష నాయకులు కొవించుకొన్న శ్రీబాగు పాక్టు ప్రజాపరిషత్తువారు శాసనములో నిముడ్చవలెనని కోరుచు కాంగ్రెసు అధ్యక్షులైన శ్రీ పట్టాభి సీతారామయ్యగారు ఇందు నిమిత్తము ప్రత్యేక కృషి చేయవలెనని కోరుచున్నారు.

శ్రీబాగు, ఒడంబడిక లోని ముఖ్య సూత్రమైన మండల వారీ సమాన ప్రతినిధి సంఖ్యా ప్రాతినిధ్యము ఏకారణము చేతనైనను ప్రజాపరిషత్తువారు అంగీకరించ వీలుకాని పట్ల రాయలసీమకు 75 వేల జనసంఖ్య కొక్క ప్రతినిధి చొప్పున శాసనసభా ప్రాతినిధ్య మిచ్చుట కంగీకరించవలెనని కోరుచున్నారు.

ఆంధ్రరాష్ట్ర నిర్మాణమునకు ప్రాతిపదికయై రాయలసీమ సర్కారు ఆంధ్రనాయకులచే అంగీకృతమై ఆంధ్ర మహాసభయు ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు, పలుమారు ఆమోదించిన శ్రీబాగు ఒడంబడిక అమలుపరచు ప్రయత్నమునకు ఉత్తరాంధ్రులు సంపూర్ణ సహకారము చూపవలెననియు, దానిని లాఘువపరచు ప్రయత్నమెవ్వరుచేసినను పరస్పర విశ్వాసమునశించి రాయలసీమను ప్రత్యేకముగా విడగొట్ట కోరువారి వాదమును బలపరచిన వారగుదురని ఈ సభవారు సకలాంధ్రులను హెచ్చరించుచున్నారు."

పై తీర్మానమును డాక్టరు చిలుకూరు నారాయణరావుగారు బలపరచుచు భాషా సూత్ర మంగీకరించుటతో విశాలాంధ్రము అనగా తెలంగాణాకూడ చేర్చి ఏర్పరచవలసివుందని నుడివిరి. తర్వాత యన్. సీతారామనాయుడు, కె. వెంకట రమణాచార్యులుగారు, ఒడంబడికలు రక్షణలు మొదలగునవి లేకనే ఆంధ్రరాష్ట్రమున చేరట మంచిదని ప్రసంగించిరి. తీర్మానమేకగ్రీవముగా (కరతాళములతో) అంగీకరింపబడెను. వ్యతిరేకులైనా ఉన్నారాయని ప్రశ్నింగా ఎవరును అపపడలేదు. జయధ్వానములతో సూర్యకుమారి వందేమాతరగీతముతో సభ ముగించబడెను.

ఆహార పదార్థముల కంట్రోలు

ఉత్తర్వులను ఉల్లంఘిస్తే 3 సంవత్సరముల ఖైదు

న్యూఢిల్లీ, నవంబరు 9: ఆహార పదార్థములకు సంబంధించిన కంట్రోల్ ఉత్తర్వులను ఉల్లంఘించువారికి మూడు సంవత్సరముల వరకూ ఖైదు, జరిమానా విధింపబడునని తెలుపుచూ భారత ప్రభుత్వము నేడు ఒక ఆర్డినెన్సును జారీ చేసినది. ఈ ఆర్డినెన్సు పేరు, 1948 అత్యవసర వస్తువుల సప్లై ఆర్డినెన్సు.

కంట్రోల్ ఉత్తర్వులు వర్తించే యే ఆస్తికి సంబంధించి యైనాసరే ఉత్తర్వులు ఉల్లంఘింప బడినట్లైన, ఆ ఆస్తిని ప్రభుత్వం స్వాధీన పరచుకొనుటకు ఈ ఆర్డినెన్సు అవకాశం మొసంగుచున్నది.

ఓటర్లుగా చేరుటకు సౌకర్యములు

చెన్నపట్నం, నవంబరు 9: చెన్నపట్టణములో ఇంకనూ ఓటర్లుగా చేరనివారిని, చేర్పించుటకై నవంబర్ 10 నుంచి 20 తేదీ వరకు 300 మంది ఉద్యోగులు ప్రతి ఇంటిని సాయంత్రం 6 నుంచి 9 గంటల వరకు చూతురని రాష్ట్ర ఎలెక్షన్ కమీషనర్ శ్రీ వెంకటేశ్వరన్ తెల్పిరి.

ఎన్యూమరేటర్లు సెలవు దినములలో ప్రొద్దునపూటకూడా వివిధ గృహములను సందర్శింతురు. నవంబర్ 7 తేదీ వరకు చేరిన దరఖాస్తులను పరిశీలించుటకు, ఓటర్లను చేర్చుకొనుటకు ఎన్యూమరేటర్లు తగు జాగ్రత్త వహింపవలసినదిగా కమీషనర్ గారు వారికి తెల్పిరి. ఈవిధముగా నగరములో, జిల్లాలలోకూడా సంపూర్ణముగా జాబితాలను తయారుచేయుట సాధ్యపడునని అధికారుల అభిప్రాయము.

మార్చి రాజ్యాంగమును ప్రకటించిన తర్వాత జాబితాలను ప్రకటింతురు. అప్పటికి ఓటర్లుగా చేరనివారు తిరిగి కమీషనర్‌కు వ్రాసుకొని ఓటర్లుగా చేరవచ్చును.

భారతదేశం ప్రపంచ భవిష్యద్భాగ్య నిర్మాత

(1-వ పేజీ తరువాయి)

విధానమైనను ప్రజల ఆశయములకు లక్ష్యములకు సంబంధం లేనిదై యున్న యెడల, అట్టి రాజ్యాంగ విధానము నిరర్థకమైనదగును. అట్టి ప్రజాశయములకు ఆరాజ్యాంగవిధానము గౌరవపడినదై వెనుకబడియున్న యెడల ప్రజలనుకూడా అవి వెనకకీడ్చును. అని ప్రజల మనోభావముల కంటె అతీతముగా నున్నప్పుడే, అది ప్రజానీకమును అభ్యుదయ మార్గములో ముందుకు నడిపించగలదు. ఈ రాజ్యాంగ పరిషత్తు ఆమోదించిన లక్ష్య నిర్వచన తీర్మానము అధర్మమును నిర్వర్తించునట్టిదై యున్నది. ఆ తీర్మానము ఆమోదింపబడిన తర్వాత ప్రజాశయములకు కార్యాచరణ రూపమును కల్పించు సందర్భములో చాలా చర్చలు జరిగెను. ఉద్రేకావేశములు చెలరేగెను. అనేక అప్రధాన విషయములకై తీవ్ర వాదోపవాదములు జరిగెను. ఆ విషయములన్నియు కేవలము అముఖ్యమైనవని నా అభిప్రాయముకాదు. వివిధ విషయముల తారతమ్యములను గమనించునప్పుడు వాటి ప్రాధాన్యము తక్కువగా కన్పించును. ఏది ముందు ఏది తర్వాత అనే విషయమును గమనించవలసి యున్నది. ముందు గమనించవలసినది వెనుకగాని, వెనుక గమనించవలసిన అంశములను ముందుగా గాని శ్రద్ధ వహించుట తగదు. అట్టి అపసవ్య వ్యవహార పద్ధతిలో, ప్రప్రథమ ప్రధాన విషయములు మరుగుపడి పోగలవు.

ఈ రాజ్యాంగ విధానములోని వేర్వేరు నిబంధనలను నే నిప్పుడు పరిశీలింప దలంచుట లేదు. కొన్ని ప్రాతిపదిక విషయములను మాత్రం మీ కిప్పుడు నివేదింప తలంచితిని.

కామనువెల్తులో స్వతంత్ర భారత దేశ ప్రసక్తి

ఇటీవల నేను భారతదేశము విడచి ఖండాంతరములకు పోయియుంటిని. అచట ఇతర దేశాల తాలూకు ప్రధానులను, రాజకీయ వేత్తలను నేను కలిసికొని వారితో మాట్లాడి వచ్చితిని. మన మాతృదేశమును ఆ దూర ప్రదేశమునుండి పరికించెడిభాగ్యము నాకు కలిగినది. దూరంనుంచి చూచేవారికి యీ దేశంలోని అనేక చిల్లర విషయాలు కన్పించవు. దేశ మధ్యంలో నుండేవారికి అనేక ఆంతరంగిక వ్యవహార సమస్యలు, చిక్కులు కన్పించు చుండగలవు. ఈ సమస్యల పరిష్కార తాపత్రయములో మునిగి తేలుతూ ఉండేవారికి విశ్వరూప దర్శనము కలుగుటకు సాధ్యం కాదు. మనము రెంటిని గమనించాలి. చిల్లర సమస్యలనూ గమనించాలి. బాహుళ్యమైన విశ్వపరిశీలననూ చెయ్యాలి. అతివేగంగా మార్పులు జరుగుచున్న ప్రస్తుత కాలములో ఆ రీతిగా విశ్వపరిశీలనము చేయుట మరింత ఆవశ్యకము—అతివేగంగా మనచుట్టూ జరుగుచున్న మార్పులవల్ల మన ప్రకృతికూడా మార్పు చెందుచున్నది. అందువల్ల దేశమధ్యంలోనుండి కొంచెం దూరంగాజెల్లి దూరమునుంచి మనదేశ పరిస్థితి ఎట్లున్నదో గమనించుట అవసరము. అట్టి అవకాశమునాకు లభించినది. ఆ దూర ప్రాంతములనుండి భారతదేశ మహోజ్వలతార చక్రక్రము నుంచి అంతరిక్షమున కెగబ్రాకుచు, తారాపథములో తన చల్లని కాంతులను వెదజల్లుచు ప్రకాశించుచున్నది. ఆ భారత నక్షత్ర కాంతిని మార్గమునుండి నేను చూచితిని — అనేక దేశములు యీ నక్షత్రమునై పుచూపులునిగిడ్చి చూచుచున్నవి — ప్రపంచమును సక్రమ మార్గములోనికి నడిపిద్దగల శక్తియొకటి యీ స్వతంత్రభారత నక్షత్రదీప్తి నుండి ఆవిర్భవించగలదని అన్యదేశాలవారు ఆశించుచున్నారు. ప్రపంచము నేడు అపసవ్యమార్గములోనుండుటవల్లనే పరిష్కార దుస్సాధ్యమైన దుష్కర జటిల సమస్యలు ప్రపంచమును నేడు ఎదుర్కొనుచున్నవి. ప్రపంచమంతయును మహా ప్రళయమునకు సిద్ధమగుచున్నదా యను సందేహముకూడా కలుగుచున్నది. కాని, సత్సంకల్ప పూరితమైన సత్పురుషులనేకులు యీ ప్రళయమును వారించుటకై తమశక్తిసామర్థ్యములను వినియోగించి కృషిచేయుచున్నారు. వారికృషి ఫలించగల అవకాశములుకూడా కాన్పించుచున్నవి. అట్టి శక్తులతో కలిసి భారతదేశము పనిచేయగలదనే ఆశ ప్రపంచమున కేర్పడియున్నది.

మన రాజ్యాంగపరిషత్తు యొక్క లక్ష్యనిర్వచన తీర్మానమును నేను ప్రతిపాదించి రమారమి ఒక సంవత్సరం పైన 11 మాసములు గడచినవి. అప్పటికంటె ఇప్పుడు మనము సర్వస్వతంత్ర రాజ్యంగ వ్యవహరించుచున్నాము. కాని, మనము యీ మధ్యకాలములో చాలా దుఃఖభరిత విషాద ఘట్టములను అనుభవించితిమి. ఏదేశముకొరకై మనము నూతన రాజ్యాంగ విధానమును తయారుచేయ సంకల్పించితిమో ఆ దేశము రెండు ముక్కలుగా ఖండింపబడినది. ఆటుతర్వాత జరిగిన విషయములన్నియు మన మనస్సులలో ఇంకా తాజాగానే ఉన్నది. ఈసంఘటనలన్నియు జరిగినప్పటికీ, భారతదేశము బలిష్ఠమై స్వాతంత్ర్య సాధనయందు అభివృద్ధి చెందుచున్నది. ఈస్వాతంత్ర్య పథములో మనము ప్రవేశించుటలో పరమార్థము చాలా యిమిడియున్నది. మనకే కాదు. ప్రపంచమంతటికిని యిందులో విశేషమైన అంతరార్థముకలదు. ఈ అంతరార్థమును ప్రపంచమిప్పుడు గ్రహింపగల్గుచున్నది. ఆసియాఖండ వ్యవహారాలలోను, ప్రపంచ వ్యవహారాలలోను భారతదేశము వహింపగల ప్రాధాన్యమును ప్రపంచము గ్రహించుచున్నది. మన దేశము వహించెడి పెద్దరికములోకానికి మంగళప్రదముకాగలదు. కొన్ని దేశాలవారికి మనము వహింపబోయెడి పెద్దరికము కంటకముగా నుండవచ్చును. మనము అవలంబింపబోయెడి ధోరణిని గూర్చి వారు భయపడుచుండవచ్చును. ఏమైనప్పటికీ, చిరకాల పరరాజ్యసమస్యనుండి భారతదేశము విమోచనపొందిన సర్వస్వతంత్ర ప్రజారాజ్యమైనది. ఈ ఒక్క విషయమే ప్రపంచ చరిత్రను ఉత్తరగతిని మార్పుచేయ గలదు. మార్పుచేయుచున్నది. మన స్వతంత్ర భారత ప్రభుత్వము ఉత్తరోత్తర ప్రపంచగతిని ఎంతవరకు సంస్కరించగలదనే విషయమును యీ రాజ్యాంగపరిషత్తు యిప్పుడు నిర్ణయించవలసియున్నది.

భారత ప్రజా ప్రతినిధుల బాధ్యతలు

ఈ రాజ్యాంగ పరిషత్తుమాత్రమే గాక, మన భవిష్యత్ శాసన సభ్యవర్గములుకూడా భారతజాతి సంకల్పబలమును వ్యక్తీకరించవలసి యున్నది. అందుకొరకై మనము వహించెడి బాధ్యత అపారమైనది. అమోఘమైనది. అధికార స్వాతంత్ర్యమువల్ల బాధ్యత ఏర్పడును. బాధ్యతలేని అధికారం స్వాతంత్ర్యంకాజాలదు. బాధ్యతారహితంగా ప్రవర్తించడమే అస్వాతంత్ర్యము మన పూర్వచరిత్ర ఫలితంగాను, లౌకికముగా మన దేశమునకు ప్రాప్తించినది. ల్లను, మన జాతీ స్వాతంత్ర్య శక్తి సంపదవల్లను మనము అనివార్యంగా ప్రపంచ వ్యవహార రంగములో ప్రధానపాత్రవహించవలసి యున్నది. అట్టి ప్రధానపాత్రను మనము వహించవలసి యుండుటవల్లనే మనకిప్పుడు ఏర్పడిన బాధ్యత మరింతఅధికమగుచున్నది. మన జాతినాయకుల సామర్థ్యాతిశయములను నాకు పరిపూర్ణ విశ్వాసము కలదు. అయినప్పటికీ, మన మిప్పుడు వహించవలసి వచ్చుచున్న బ్రహ్మాండమైన బాధ్యతను తలచుకుంటే నాకు హృదయం కంపించుచున్నది. ఈ బాధ్యత మన నెత్తిపై బడినది. దీనిని మనము తప్పించుకోలేము కనుక, మనసంకుచిత వాద ప్రతివాదములలో మునిగియున్నట్లయితే, మనము వహించవలసిన అపారమైన బాధ్యతను విస్మరించుట తటస్థింపగలదు. మనము విస్మరించినప్పటికీ, ఆ బాధ్యత మనకు తప్పదు.

మనలక్ష్య నిర్వచన తీర్మానములో మన మొకమాట చేర్చియుంటిమి. ఈ ప్రాచీన భారత భూమి ప్రపంచశాంతికిని, మానవకోటి క్షేమాభ్యుదయములకును తాను వహింపవలసిన సక్రమ గౌరవస్థానము నది వహింపగలదు అనేమాట ఆతీర్మానములో గలదు. ఇందువల్ల మనకేర్పడిన మహత్తర బాధ్యతను యీ సభవారు గ్రహించవలెను. అనేక వివాదగ్రస్తమైన అంశములను యీ సభవారు తర్జన భర్జన చేయవలెను. చైతన్యం గల దేశం మనది అనుటచేత వాద ప్రతివాదములు జరగగలవు. మనలో మనకు భిన్నాభిప్రాయములు ఉండగలవు. భిన్నమార్గములలో మనము వాదించవచ్చును. కాని, మనమొక్క కట్టకడపటి తీర్మానమునకు వచ్చినపిమ్మట దానికి మనము కట్టుపడియుండి ఏకముఖంగా వ్యవహరించక తప్పదు. కామనువెల్తులో భారతదేశము చేరు విషయమై నేను లండను సభయందు ఏవిధమైన ఒప్పందము చేయలేదు. ఆ విషయములను ఈ రాజ్యాంగ పరిషత్తు మాత్రమే నిర్ణయించవలసి యున్నది. ఈ సభవారు చర్చించగల రెండు ముఖ్యమైన వివాదగ్రస్త విషయములగూర్చి నేను ప్రస్తావించ దలచితిని. ఒకటి భాషారాష్ట్ర నిర్మాణము. రెండవది యావద్భారత వ్యవహారభాష.

ఇవి రెండును ముఖ్యమైన సమస్యలే—కాని ఏకైక దేశభాష విషయములో భిన్నాభిప్రాయములు కలవు. మన అభిప్రాయ నిర్ణయమునే యితరులకు అంటగట్టకూడదు. మనము యీ విషయములో అవలంబింపవలసిన వ్యవహారపద్ధతి తీర్మానమును చేయుటలేదు. శాసనములుచేయుటలేదు. దేశైక భాష విషయములో నా మట్టుకు నాకొక అభిప్రాయం కలదు. ఇతరుల అభిప్రాయం మరొక విధంగా ఉండవచ్చును. కాని నా అభిప్రాయమును ఇతరులకు వర్తింపచేయవలెనని నేను యత్నించను. కాని యితరుల సహకారంతో నా అభిప్రాయమును సాధించుటకై యత్నించెదను. మన నూతన రాజ్యాంగవిధానము అమలులోనికి వచ్చినపిమ్మట అది స్థిరపడినపిమ్మట పైజెప్పిన వివాదగ్రస్త విషయములను ఒక్కటొక్కటినీ పరిష్కరింప వీలగునవచ్చును.

కామన్వెల్తుతో సంబంధాలు

భారతదేశము యొక్క భవిష్యద్రాజ్యాంగ విధానము సర్వస్వతంత్రప్రజాస్వామ్యముగా నుండవలెనని మనమిదివరకు లక్ష్య నిర్వచనము చేసియుంటిమి. భారతదేశము స్వతంత్ర ప్రజారాజ్యంగా ఉండవచ్చును. కాని ఇంగ్లాండుతోగాని ఇతర రాజ్యాలతోగాని, బ్రిటిష్ కామనువెల్తు అని చెప్పబడే రాజ్యకూటంతోగాని భారతదేశానికి ఉండవలసిన వ్యవహార సంబంధములను యీ రాజ్యాంగపరిషత్తు మాత్రమే నిర్ణయించవలసియున్నది. మన భవిష్యద్రాజ్యాంగవిధాన మెట్టిదైనను దానితో నిమిత్తములేకుండానే మనకు ఇతర దేశాలతో ఉండవలసిన సంబంధమును ప్రత్యేకంగా నిర్ణయించవలసియున్నది. లండనుకు నేను వెళ్లినప్పుడు ఈ విషయమై ప్రయివేటు సంభాషణలలో చాలామందితో చర్చించియుంటిని.

ఇక్కడ హాజరైన మనలో ఎవరైనను భారత భవిష్యద్భాగ్య నిర్మాతలము అగుదుమో కామో నాకు తెలియదు. భవిష్యద్భాగ్య నిర్మాత అనేది చాలా పెద్దమాట. భారతదేశమే ప్రపంచ భవిష్యద్భాగ్య నిర్మాత. మనమందరమును యీ దేశానికి ప్రతినిధులము. కనుక మనమందరమును లోక భవిష్యత్ నిర్మాతలమని గ్రహించి వ్యవహరించవలెను. ఈ దృష్టిలో మన సమస్యల నన్నింటినీ మనము పరిష్కరించవలెను. చిల్లర విషయములలో వాదప్రతివాదములకు దిగుట అప్రశస్తము. అట్టి వివాదములు ప్రస్తుత ప్రపంచ పరిస్థితులలో అప్రస్తుతంగా నుండును. అనేకకోట్ల జనులు, మన దేశీయులేగాక అన్యదేశీయులుకూడా మనవైపు చూపు నిల్పి నిరీక్షించుచున్నారు. కనుక మనమది సద్దెరిగి వ్యవహరించవలెను.

మన రాజ్యాంగ విధానము సమయానుకూల పరివర్తనావకాశము కలదై యుండవలెను. అది స్థిరమైన జడస్వరూపంలో నుండకూడదు. రాజ్యాంగవిధానములకు స్థిర స్వరూపమనేది లేదు. అది సమయానుకూల సంస్కరణకు వీలైనదిగా యుండవలెను. ఈ రాజ్యాంగ విధానము కొన్ని సంవత్సరాలు గడచినతోడనే తిరిగి సంస్కరించుటకు పూనుకోవచ్చునన్నే, గమువుకు యీ రాజ్యాంగవిధానములో నిబంధన వచ్చును. అట్టిది చాలా అవసరము. కొత్త రాజ్యాంగవిధానము ప్రకారంగా యుక్త వయస్సువచ్చిన ప్రతివానికి ఓటింగు హక్కు కలదు. అట్టి సార్వజనిక ఓటింగుతో ఎన్నుకోబడిన కొత్త శాసనసభలలోని సభ్యులు పరిపూర్ణముగా ప్రజాప్రతినిధులై యుందురు. అట్టి సంపూర్ణ ప్రజాప్రతినిధి సభ యీ రాజ్యాంగమును సంస్కరించుటకు సులభావకాశము కలిగినదై యుండవలెననుట న్యాయము.

భాషారాష్ట్రములు

భారతదేశములోని రాష్ట్రములను పునర్విభజన చేయుట అనివార్యముగా కన్పించుచున్నది. విజ్ఞానమును బట్టియు, భౌగోళిక పరిస్థితిని బట్టియు, ఆర్థికావసరములను బట్టియు, ప్రజాభీష్టమును బట్టియు రాష్ట్రవిభజన చేయవలసియున్నది. "భాషా రాష్ట్రములు కావాలి" అనేమాట పలికినంత మాత్రము, చాలదు. అది చాలా పెద్ద విషయము. కాని, దానికంటె చాలా ముఖ్యమైన పెద్ద విషయములు కూడా ఉన్నవి. మనకు లభించిన దేశాన్ని పునర్విభజన చేయుటకు ముందు యావత్తు సందర్భ పరిస్థితులను సమగ్రంగా ఆలోచించాలి. ఈ విషయము చాలా నిదానంగా ప్రశాంత పరిస్థితులలో పరిష్కరించవలసియున్నది. దానికి సంబంధించిన వివిధాంశములను సశాస్త్రీయంగా చర్చించవలెను.

ఈవిషయములో ఉద్రేకములుకవేశములు ప్రబలుటకవకాశములు కలవు. ఈ ఉద్రేకావేశములు శాంతించి మన మనస్సులు నిర్మలముగా ఉన్నప్పుడు ఈవిషయమును రాజ్యాంగపరిషత్తు తగిన తరుణమునితోంచి ఆలోచించవలెను. ఇది కొందరపాటుతో ఉద్రేకావేశం వచ్చి నిర్ణయించవలసినది కాదు. దానికి కాలము పరిపక్వమైనప్పుడు తగినముహూర్తం చూచి ఆలోచించవలసి యున్నది.

దేశభాష

దేశైకభాషకూడా అవసరమైనచోట వారు కొందరు యీసభలో పరభాషయందు ఉపన్యసించుట మన దురదృష్టమే. మనకు జాతీయ వ్యవహారభాష ఒకటి కావాలి. అది లేకపోవుట లోపంగా ఉంది. కాని, యీమార్పును తెచ్చి పెట్టుటకై మనము ఇప్పుడు తగాదాలకుదిగి యీ రాజ్యాంగ విధానమును ఆచరణలోనికిరానీకుండా కాలహరణముచేస్తూ దానిని నిలిపివేయుటకు ప్రయత్నించరాదు. దేశైక భాష చాలా జరూరైనవిషయమే. కాని దానికోసం తొందరపడుటకూడా అనర్థదాయకమే. ఇంగ్లీషుస్థానే ఇంకొక దేశభాషను వర్తింపజేయుటకు చాలామంది ప్రయత్నిస్తున్నారు. కాని, యీ క్రొత్త భాషను అంగీకరింపనివారుకూడా ఉన్నారు. మనము వారిని నిర్బంధించుటవల్ల అత్యధికమైన ప్రతిఘటన, దేశములో బయలుదేరగలదు. చిట్టచివరకు మన సంకల్పము నెరవేరక దానికి విఘాతమేర్పడును.

అల్పసంఖ్యాక వర్గములు

అల్పసంఖ్యాకవర్గముల హక్కులను రక్షింపవలెనని మన లక్ష్యనిర్వచన తీర్మానములో చెప్పబడెను. అధికసంఖ్యాక వర్గముల ప్రాబల్యమును చూచి అల్పసంఖ్యాక వర్గములకు కలిగెడి భయభ్రాంతులను తొలగించవలెను. అల్పసంఖ్యాక వర్గములు వెనుకబడియున్న కారణముచేత వారినివృద్ధిలోకి తీసికొని రావలెను. కాని అంగీకారంగా ఈ రెండు వర్గాలకు మధ్య వెనుకటివలె భేద భావములను స్పర్థలను కల్పించకూడదు. దేశంలో అందరూ ఒక్కటేతీరుగా ఉండాలని శాసించుట తగదు. అందుకుమనము పూనుకొనుటలేదు. ప్రతి అల్పసంఖ్యాకవర్గము వ్యవస్థలోనికి వచ్చుటయే అవకాశములను కల్పించుటకుగాక, యీ భిన్నవర్గాలవారు అంతకంతకు సన్నిహితమగుటకును ఏకముఖమునకూడా అవకాశములను కల్పించవలెను.

ఇప్పుడు నేనుచెప్పిన విషయములనన్నింటిని గమనించి యీ రాజ్యాంగచట్టములోని వేర్వేరు నిబంధనలను పరిశీలింపవలెనని ఆకాంక్షిస్తున్నాను.

నెహ్రూ తన ఉపన్యాసము ముగించినతోడనే సభలో హర్షధ్వనులు చెలరేగెను.

హైదరాబాద్ విభజనకిది సమయం కాదు

మున్షీ ప్రకటన

1 వ పేజీ తరువాయి

రమా వ్యక్తులుగా మనగల్గెదము. హైదరాబాదులో, శాంతి క్రమబద్ధమైన ప్రభుత్వము ముందుగా ఏర్పడవలెను.

భారతదేశముయొక్క శాంతిభద్రతలకు ఇది చాలా అవసరం. హైదరాబాదును గురించి నాకు తెలిసిన దానిని బట్టి, నేను ఒక్క విషయము గట్టిగా చెప్పగలను. హైదరాబాదు సంస్థానం సాధారణ ప్రజాస్వామ్య పరిపాలనకు అర్హమయేస్థితికి రావడానికి ఇంకా చాలాకాలం పడుతుంది. భాషాప్రయుక్తంగా సంస్థానమును విభజించవలెనన్న ఆందోళన కొత్తసమస్యలను సృష్టించి స్థితిగతులను మరీ విషమింపజేయగలదు.

ఇండియా ప్రస్తుత విషమస్థితినుండి తేరుకొనేవరకు హైదరాబాదు సంస్థానమును యథాతీతిగానే ఉంచవలెనని నా అభిప్రాయము." పోలీసుచర్యకు పూర్వం రజాకార్లు సాగించిన దురాగతాలను వర్ణించి మున్షీ ఇట్లు చెప్పెను:—"అంతకాలమూ, నేను ఏమి చేయలేని అసహాయస్థితిలో ఉంటిని. ఈ బందిపోట్ల దుష్కృత్యాలను చూస్తూ ఊరుకోవలసి వస్తున్నదే అని నా హృదయం వ్యథతోనూ ఆక్రోశంతోనూ పరితపించి పోయింది."

మున్షీగారు శాస్త్రి, చౌదరీల సేవను కొనియాడిరి. అనేకమంది భారతీయులు, హిందువులు సైతం హైదరాబాదులోకి దొంగతనంగా ఆయుధములు చేరవేసిరని చెప్పి, మున్షీ ఈ దొంగవ్యాపారస్థుల నిట్లు తీవ్రముగా గర్హించెను:—"హైదరాబాదులోనూ, బొంబాయిలోనూ ఉన్న అనేకమంది హిందూ వ్యాపారస్థులు పది రాళ్లకోసం ఈ పాపిష్టి పనికి పాల్పడిరి. ఈ పాపపు సొమ్మును స్పృశించ నిరాకరించిన వారు కూడా కొంతమంది లేకపోలేదు. కాని దురదృష్టవశాత్తు, ధనమే పరమార్థంగా పెట్టుకున్నవర్గాలు కొన్ని ఈ దేశంలో యథేచ్ఛగా వ్యవహరిస్తున్నవి."

బొంబాయి కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు పాటేలు మున్షీగారు "హైదరాబాదు హీరుడని" వర్ణించెను. దేశ స్వాతంత్ర్యమును స్థిరపరచే ప్రయత్నంలో చిరకాలము మున్షీగారి సేవా సహాయములు లభించగలవని ఆశించుచున్నాననీ, భగవంతుడు ఆయనకు దీర్ఘాయుస్సు ఆరోగ్యమును ప్రసాదించవలెనని ప్రార్థించుచున్నాననీ, పాటీలుగారు అనిరి.

లియాకతాలీఖాన్ అభిప్రాయం

కరాచీ, నవంబరు 8: పాకిస్తాన్ ప్రధానమంత్రి లియాకతాలీఖాన్ నేడొక బ్రాడ్‌కాస్టు ప్రసంగంలో కామన్వెల్తు ప్రధానుల సమావేశం గురించి ఈవిధంగా ప్రస్తావించెను:

"ఏ సూత్రములను ఆధారంగా చేసుకొని అభివేళకారాజ్యకూటమి నిర్మించబడినదో ఆ సూత్రములను తొందరపడి తిరస్కరించరాదు. ఈ సూత్రములలో ఉన్న మంచి చెడ్డలను జాగ్రత్తగా చూచి విలువ ఎంతవున్నదోవ్యాప్తేనే వాటిని వదులుకోవలెనా ఉంచుకోవలెనా అన్నది నిర్ణయించుకోవలెను."

ప్రపంచశాంతి సాధనలో కామన్వెల్తు చాలా ప్రధాన పాత్ర వహించగలదని లియాకతాలీఖాన్ అభిప్రాయపడెను.

కాశ్మీర్ సమస్యగురించి ప్రస్తావించుచూ పాకిస్తాన్ ప్రధాని ఇట్లనెను.

"ప్రజాస్వామ్య సూత్రములలో ఇండియాకు విశ్వాసమున్నట్లైతే పాకిస్తాన్‌కు కూడా విశ్వాసమున్నది. ఇట్టి పరిస్థితిలో, కాశ్మీర్ ప్రజలను, వారి భవిష్యత్తును వారినిర్ణయించుకొనుగానిర్ణయించుకోనివ్వడానికి ఇండియాకు అభ్యంతరం ఉండకూడదు. కాశ్మీర్ ప్రజలు స్వేచ్ఛగా తమ అభిప్రాయమును వ్యక్తపరుచుకోనివ్వవలసినది, కాశ్మీర్ సమస్యా పరిష్కారమునకు ఇదే న్యాయమైన మార్గమని పండిట్ నెహ్రూతోను ఇతరులతోనూ లండన్‌లో జేసుకున్న సంభాషణలో తెలియపరచితిని.

మధ్య ప్రాచ్య దేశాల పాకిస్తాన్‌ను సౌహార్దంతోను ఆదరంతోను చూచుచున్నవని చెప్పి లియాకతాలీఖాన్ ఇట్లనెను:- "ప్రపంచంలోఉన్న ముస్లిం రాజ్యములన్నీ ఆలోచనలోను కార్యాచరణలోనూ ఏకీభవించడంకన్న ప్రస్తుత పరిస్థితిలో తరుణోపాయంలేదు." ఐక్యరాజ్యసమితితో సహకరించి ఆ సంస్థను సర్వవిధాలా బలపరచవలెనని కామన్వెల్తు ప్రధానులు అంతా ఏకగ్రీవంగా అభిప్రాయపడుచున్నారని లియాకతాలీఖాన్ చెప్పెను.

యూదు అరబ్ ముఖాముఖి సంప్రతింపులు ప్రారంభించుటకు యత్నం

మధ్యవర్తిబంచ్ కృషి: భద్రతామండలి చర్చ

పారిస్, నవంబరు 9: భద్రతామండలి నేడు రహస్యముగా సమావేశమై పాలస్తీనామధ్యవర్తి రాల్ఫ్‌బంచ్ పాలస్తీనా సమస్య పరిష్కారానికి చేసేసూచనలను వినబున్నది. పాలస్తీనాలో తాత్కాలిక యుద్ధ విరమణను రద్దుచేసి శాశ్వత సంధికై ఏర్పాట్లు చేయవలెననీ, ఉభయ పక్షాలు మధ్యవర్తి సంప్రదింపులు ప్రారంభించుటకై తాను చేసే ప్రయత్నములు చేయవనీ, భద్రతామండలికి చెప్పవనని తెలుస్తున్నది. నెగెవ్ రంగంలో వలెనే గాలిలీ రంగంలో కూడా యుద్ధవిరమణ ప్రాంతాలను గట్టిగా నిర్ణయించవలెనని బ్రిటన్ చేసిన ప్రతిపాదనపైనకూడా భద్రతామండలి ఈవేళ చర్చించగలదు.

అరబ్బులు, యూదులు సంప్రదింపులు ప్రారంభించుటం తాను కోరుతున్నానని మధ్యవర్తి బంచ్ నిన్న ప్రకటించి ఉండెను. నిన్నరాత్రి న్యూయార్కులో, సమితికి ఇజ్రాయెల్ తరఫున వెళ్లిన ప్రతినిధులలో ఒకడైన మైకేల్ కోమే మాట్లాడుతూ "ఉభయపక్షాలమధ్య సరాసరి సంప్రదింపులు జరపటానికి కొన్ని ప్రయత్నాలు జరుగుతున్నవి." అని చెప్పెను. అమెరికాలో ఇజ్రాయెల్ ప్రత్యేక ప్రతినిధి ఎలియాహూ లిప్‌స్టైన్ నిన్న న్యూయార్కు టైమ్స్ పత్రిక విలేఖరితో మాట్లాడుతూ "ఈ మధ్యనే ఒక ప్రముఖ అరబ్ దేశం అతి నిర్దిష్టమైన పద్ధతిలో మాకు రాజీ ప్రతిపాదనలను చేసినది" అని తెలియజేసెను. ట్రూమన్ ఎన్నిక ఫలితం తెలిసిన వెంటనే ఆ అరబ్ దేశం ప్రతిపాదన చేసినదని అతడు చెప్పెను కాని ఆ దేశంపేరు మాత్రం బయటపెట్టలేదు.

ఇజ్రాయెల్ విదేశోద్యోగి ఖండన

టెల్ ఎవీవ్‌లో ఒక ఇజ్రాయెల్ విదేశాంగ శాఖోద్యోగి సంప్రదింపులవార్తలు నిరాధారములని ఖండించియుండెను. ఈజిప్టు విదేశాంగ మంత్రికూడా నేడు పారిస్‌లో ఈ వార్తలను ఖండించెను.

యుద్ధస్థితి

నెగెవ్ రంగంలో యూదు సైన్యాలు వితీరంలోనున్న గాజా (పాలస్తీనా అరబ్ ప్రభుత్వ కేంద్రం)ను ఆక్రమించుకోవచ్చునని నిన్నటి టెల్‌ఎవీవ్ వార్త ఒకటి తెలియజేస్తున్నది. ఈజిప్టు సైన్యాల చేతిలో ఉన్న ఆఖరి పాలస్తీనా నగరం ఇదే. పాలస్తీనా అంతా యూదుల చేతిలో ఉన్నదని అనలేదని మధ్యవర్తి బంచ్ నిన్న ప్రకటించెను. జెరూసలేం రంగంలో సమితి యుద్ధవిరమణ పరిశీలకుడుగా ఉన్న కేన్‌మెక్వీల్ ఆ పట్టణాన్ని సైన్యరహిత ప్రాంతంగా చేయుటకు తానొక పథకం వేస్తున్నానని చెప్పెను.

ఇజ్రాయెల్ ప్రధాని హెచ్చరిక

ఇజ్రాయెల్ ప్రధాని బెన్‌గురియన్ నేడు ఒక రంగంలో ఇజ్రాయెల్ సైన్యాలను పరిశీలిస్తూ, "ఇజ్రాయెల్ దేశ సరిహద్దులను ఖాయంగా నిర్ణయించేది ఇజ్రాయెల్ సైన్యాలు మాత్రమే" అని హెచ్చరించినట్లు టెల్‌ఎవీవ్‌వార్త ఒకటి తెలియజేస్తున్నది.

సిరియామంత్రులరాజీనామా

డెమాస్కస్, నవంబరు 4: సిరియా మంత్రులు ముగ్గురు ఈ వేళ రాజీనామా నిచ్చిరి. ఇందులో సహాయ ప్రధానికూడా ఉన్నాడు. దీనివలన ప్రతిష్టంభన ఏర్పడదని ప్రధాని మర్దాంబే అన్నాడు.

నాన్‌కింగ్‌కు 39 మైళ్లలో కమ్యూనిస్టుసేనలు

(1-వ పేజీ తరువాయి)

ఆర్థిక దుస్థితికి చింతిల్లుచూ ప్రభుత్వం తగు చర్యలు తీసుకొన నున్నదని చాంగ్‌కైషేక్ ప్రకటించెను.

అమెరికా పక్షానచేరి సోవియట్ ప్రభుత్వంపట్ల తీవ్రద్వేషవైఖరి అవలంబించవలెనని కొందరు సభ్యులు సూచించిరి. దీనికి చాంగ్‌కైషేక్ అంగీకరించలేదు.

షాంఘైలో ప్రజలు అత్యంత భీతావహులైనారు. నేడు బియ్యం ఎంత ధనం పోసినా దొరుకుటలేదు. 24 గంటల్లో బియ్యం ధర రెట్టింపు అయినది. గతవారం ప్రకటింపబడిన సీలింగు రేటుపై 40 రెట్లున్నది. కార్మికుల వేతనాలపై నూటికి 200, 300 చొ॥ బోనస్సు ఇచ్చినప్పటికీ ధరలపెరుగుదలకు తట్టుకొన లేకున్నాము. రొట్టెలధర గతవారం సీలింగు ధరపై 16 రెట్లు పెరిగినది.

చైనా నూతన బంగారు నాణెము యాన్‌విలువ హాంకాంగులో విపరీతముగా పడిపోయినది.

షాంఘై ఉత్తర పరిసరములలోవున్న చెంగూపట్టణమునద్ద ఆకలిబాధకు తాళలేక శరణార్థులు ధాన్యాగారములపైన, లూటీ జరపగా పోలీసులు కాల్పులు జరిపిరి. ఐదుగురు గాయపడిరని తెలియుచున్నది.

నాన్‌కింగుకు 39 మైళ్ళలో కమ్యూనిస్టు సేన

నాన్‌కింగ్, నవంబరు 8: చైనా రాజధాని నాన్‌కింగ్‌కు వాయవ్య దిక్కున 39 మైళ్ళదూరములో చాంగ్ పోలింగ్ దగ్గర చైనీస్ కమ్యూనిస్టు సైనికులు ఒక ప్రయాణీకుల రైలుపై దాడిచేసిరి.

చాంగ్ పోలింగువద్ద ప్రయాణీకుల రైలుపై కమ్యూనిస్టులు చేసిన దాడి ఫలితంగా అపారనష్టం కలిగిందని వార్తలు నాకింగ్ చేరుచున్నవి. ఇద్దరు చనిపోగా అనేకమంది గాయపడినట్లు తెలియుచున్నది. పకాచో—పెంగ్‌పు (నాంకింగ్‌కు 200 మైళ్లు ఈశాన్యంగా ఉన్నది.) రైలు దారివద్ద ప్రభుత్వసైన్యాలు తీవ్ర రక్షణ సన్నాహాలు చేస్తున్నవి.

ఉత్తర ఆగ్నేయ రాష్ట్రంలో హోయాంగ్, ఫోయాంగ్ అను రెండు ముఖ్య కమ్యూనిస్టు కేంద్రాలను ప్రభుత్వ సేనలు వశపరచుకున్నట్లు ప్రభుత్వవర్గాలు తెలుపుచున్నవి. సూచోకు 60 మైళ్లలో ఉన్న కేషిన్‌కూడా ప్రభుత్వసేనల వశమైనదట.

టీంట్సిన్‌కు పీనా బృహత్ప్రాకారానికి మధ్యగల రైలుమార్గమునందలినూ ప్రభుత్వసేనలు వశపరుచుకొని కమ్యూనిస్టులను తరిమివేసినవి.

మంచూరియానుంచి బృహత్ప్రాకారం దిశగా దండయాత్ర చేయుచున్న 35000 మందిగల రెండు కమ్యూనిస్టుదళాలను ఎదుర్కొనుటకు ప్రభుత్వపు 62 వ సేనలో చెదరుగా మిగిలినవారందరూ హాంక్లో అను చోట కూడుచున్నారు. మరొక కమ్యూనిస్టుదళం పీపింగ్—మక్డెన్ రైలుమార్గంపై గల ముఖ్యకేంద్రమైన చాంగ్ లీ పై దాడిచేస్తున్నది. ఛీః బృహత్ప్రాకారం పొడుగునా కమ్యూనిస్టు బలాలు కేంద్రీకరింపబడినట్లు పక్షినాంకి పారిపోయి వచ్చిన కొందరికీపులు తెలిపినారు.

పెకింగ్, టీంట్సిన్ నగరాలలో ప్రజలభీతి హెచ్చుచున్నది. అయితే అచ్చట సైన్యాధిపతి స్వతంత్రముగా యుద్ధము సాగించవచ్చునని చాంగ్‌కైషేక్ అనుమతించినట్లు నేడు చాంకింగ్ నుంచి పెకింగ్ తిరిగివచ్చిన ప్రభుత్వ సైన్యాధిపతి (62 వ సైన్యం) జనరల్ ఫు-చో యి ప్రకటించినాడు. పెకింగ్ టీంట్సిన్ నగరాలలోనుంచి, ప్రభుత్వోద్యోగులు, రవాణా శాఖోద్యోగులు తరలిపోవలెనని జనరల్ క్లార్ చనాల్ట్ ఉత్తరువు చేసెను. షాంఘైనుంచి విదేశీయులు తరలిపోవుచున్నారు. ఇచ్చట అంతకల్లోలం చెలరేగవచ్చునని గ్లోబ్ విలేఖరి వ్రాయుచున్నాడు. షాంకింగ్ నుంచికూడా అమెరికన్లు తరలిపోవలెనని జనరల్ చెనాల్ట్ ఆహ్వానించెను.

వాషింగ్టన్‌నుంచి విలియం బుల్లిట్ ప్రయాణం

లండన్, నవంబరు 8: చైనా పరిస్థితిని స్వయముగా పరిశీలించి, అమెరికన్ కాంగ్రెస్ విదేశవ్యవహారక సంఘమునకు నివేదించు నిమిత్తమై, విలియం బుల్లిట్ నేడు వాషింగ్టన్ నుంచి చైనాకు బయలుదేరుచున్నాడు. చాంగ్‌కైషేక్‌కు సర్వవిధ సహాయం చేయవలెనని, మొదటినుంచి వాదించే వ్యక్తి విలియం బుల్లిట్ ఇటీవల

అమెరికాకు ట్రీస్టిదానం

అమెరికా - యుగోస్లావియా ఒడంబడిక?

లండన్, నవంబరు 7: యుగోస్లావియా అమెరికాతో ఒక ఒడంబడిక చేసికొనెనని చెప్పుచున్నారు. ఈ ఒడంబడిక పాఠమును గోప్‌పత్రికలు నేడు ప్రచురించినవి. ఈ ఒడంబడిక ననుసరించి రష్యా దురాక్రమణ గావించెదయెడల యుగోస్లావియా యిప్పుడు స్వతంత్రరాజ్యముగానున్న ట్రీస్టినంతటిని అమెరికనులకు యిచ్చివేయును. (గ్లోబ్)

'కొంత సత్యమున్నది'

ట్రీస్టి, నవంబరు 7: రష్యావారు దండయాత్ర చేసినయెడల అమెరికాలోనికి రాగల ఒక రహస్య ఒడంబడిక అమెరికావారికిని ఎవిటిటోకును మధ్య జరిగెనను వార్తలో కొంత సత్యమున్నదని విశ్వసనీయులగు ఇటాలియన్‌వర్గములవారు నమ్ముచున్నారు

కమ్యూనిస్టు ఎం. ఎల్. ఏ. వెంకటేశ్వర్లుగారి అరెస్టు

విజయవాడ, నవంబరు 9: చెన్నరాష్ట్ర శాసన సభలో కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారిని, పోలీసువారు, గన్నవరంతాలూకా జగన్నాథపురం కండ్రికలో అరెస్టుచేసిరి. ఈయనకు ఆశ్రయమిచ్చిన శిష్టా వెంకట్రామశాస్త్రిగారిని కూడ అరెస్టు చేసిరి. ప్రజారక్షణచట్టంకింద వీరిని అరెస్టుచేయుటకు పోలీసులు ఆరునెలలుగా యత్నించుచుండిరి.

చైనా అంతర్యుద్ధంలో జనరలిజ్మో చాంగ్‌కైషెక్ సైన్యములు పరాజిత మవుతున్నప్పటికి సరే, చైనాకు అమెరికా ఆర్థిక సహాయ కార్యక్రమం యేమాత్రముఖంటువదరని, బియ్యం, పత్తి, గోధుమ, పిండి, ఎరువులు, పెట్రోలియం ఉత్తర దక్షిణ చైనాలకు యిప్పటికి వెళుతునే ఉన్నవని, మార్షల్ ప్లాన్ పునరుద్ధరణ ప్రణాళికనిర్వాహకుడు నిన్న ప్రకటించెను.

ఐక్యరాజ్యసమితి కాశ్మీరు కమిషను

(1-వ పేజీ తరువాయి)

రకము ఫిరంగులు 25 పౌండ్లు 37 హోవిట్జర్ల సహాయముతో ఒక భారత సైనిక స్థావరముపై దాడిచేసిరి. మన సైనికులు శత్రువులను తరిమివేసిరి. తమలో గాయపడినవారిని, మరణించినవారిని 15 మందిని శత్రువు మోసికొనిపోవుచుండుట కానవచ్చెను.

యూరీవాయవ్యదిక్కున నున్న మన స్థావరములపై శత్రువులు ఫిరంగులుకాల్చిరి. కాని యిందువల్ల వారి కేట్టి ప్రయోజనము కలుగలేదు. శత్రువు మొత్తం 76 గుండ్లుపేల్చిరి. 42 మూడు అంగుళముల మోర్టారుబాంబులనుగూడ ప్రయోగించిరి.

టిత్‌వాల్ ప్రాంతమున మన సైనికులను శత్రువులుపరస్పరము ఒంటోరులపై మోర్టారులను ప్రయోగించుకొనిరి.

పూంచ్ ప్రాంతములో మన శతఘ్నికాదళము 500 మందితో కూడిన శత్రువులమూపై నూటిగా అగ్నివర్షము కురిపించి, వారికి జననష్టము కలిగించిరి. వారిలోమరణించిన, గాయపడినవారి సంఖ్య 35.

జమ్మూ-పాకిస్తాన్ సరిహద్దున చాంబ్ ప్రాంతములో శత్రువులు మన స్థావరములపై ఫిరంగులు కాల్చిరి. 25 పౌండర్ల నుండి, 3.6. అంగుళముల హోవిట్జరులనుండి వారు 300 గుండ్లు కాల్చిరి. అ. ప్రె.

మదరాసు ధరలు

మదరాసు, నవంబరు 9:

వేరుసెనగ: (532 పౌ 1-కి ఎక్స్ కోస్టాగిడ్డంగులు) మెషీన్(సేల్స్‌టాక్సుతో సహా) బజారు(పాతవి) రు. 148-0-0 150

ఆఫీసువద్ద రు.

వేరుసెనగనూనె: ఎక్స్‌పెల్లర్ (టాల్‌కోల్) (సేల్స్‌టాక్సుతో సహా) రు. 306-0-0 308-0-0

(గ్యారంటీ, ఆముదం బజారుడెలివరీ ఎక్స్‌పెల్లర్ ఇంగ్లీషుకాండి 500 పౌనులు గుని రు. 331, 332-0-0

కొబ్బరి కాయనూనె (39 సౌను గల డబ్బా) రు. 31-12-0

బంగారు-వెండి నేటి మధ్యాహ్నం 1 గంటకు ధరలు 1-కి ఎక్స్‌గా బొమ్మ సేల్స్‌టాక్సుతో సహా రు 76 4 0 పెట్లా బంగారు తులం 113 12 0 మూసబంగారు 112 0-0. సీమవెండి తులం 100-కి (రెడీ) 176 8-0 వెండి తులం 1-8-0

న్యూయార్కు దూది

న్యూయార్కు, నవంబరు 8:

డిశంబరు 31.43/31.44 మార్చి 31.48/31.48 మే 31.34/31.35 జూలై 30.47/30.47 అక్టోబరు 28.78 28.78 డిశంబరు 28 59/28.59 మార్చి 28.42/28.42 నా.

మిడిలింగ్ స్పాట్ 31.93

డిశంబరు (ఫ్యూచర్సు) 31 44

31 30

లివర్‌జన్ వల్ల

డి-లివర్

కాపాడును

డి-లివర్ అనగా పిత్త కోశ దోష పరిహారము.

SLT-4 TEL.

రబ్బరు గాజుల ధరలు

1.	రబ్బరు రింగు రజను జతలు	డ 0 11 0
2.	పట్టీ బాదా	డ 0 13 0
3.	కాంగ్రెస్ పట్టీ	డ 1 0 0
4.	వింక్‌రంగ్ చిన్నది .	డ 1 2 0
5	జాతీయపతాకం .	డ 1 4 0
6.	వించు రంగ్ మధ్యరకం .	డ 1 6 0
7.	వించూ రంగ్ పెద్దది	డ 1 8 0
8.	లైన్ వించూ	డ 1 10 0
9.	ప్లాస్టిక్ కాడా .	డ 1 12 0
10.	4 రింగుల చుట్టు	డ 1 12 0
11.	6 రింగుల చుట్టు	డ 2 14 0
12.	8 రింగుల చుట్టు	డ 3 14 0
13.	బ్రిడ్జి మీడియం .	డ 3 14 0
14.	క్రోమియం .	డ 6 8 0
15	బ్రిడ్జి పెద్దది . .	డ 6 12 0
16.	ప్లాస్టిక్ ముత్తు అధునిరం	డ 9 0 0

అన్నిరకములపోసు శాంపిల్ సెట్ 1-5 7-8-0.

BABY JEWELLERS,
50, China Bazaar Road, Madras.

కుష్ఠు బొల్లి

వగైరా తెలుపుమచ్చలు, సెగ, సవాయిరోగములకు, గ్యారంటీచికిత్స, క్యాటలాగుకు లిఖితం. జి.వి. రెడ్డి, ప్రొప్రయిటరు. వి. రెడ్డి & కో. (రిజిష్టర్డు) గోపాలపురం, తూ॥గో॥జిల్లా.

DEAFNESS

Partial or total-complicated with head noices and other troubles - how long and what causes-cured radically and permanently in four weeks by our safe sure world - wide reputed and tested herbal home-treatment. Guaranteed cent per cent success, Particulars on request. Please Correspond in English.
Kamala Works, Panchpota, Bengal

యునైటెడ్ కమర్షియల్ బ్యాంకు లిమిటెడ్.

2, రాయల్ ఎక్స్ఛేంజ్ ప్లేస్, కలకత్తా.

●

చెల్లించిన మూలధనము:
రు. 2 కోట్లు

రిజర్వు ఫండు:
రు. 40 లక్షలు.

జి. డి. బిర్లా, చేర్మన్.

బి. టి. ఠాకూర్
జనరల్ మేనేజరు

ఇండియా బర్మాలలోని ముఖ్యమైన అన్ని పట్టణములలోను నగరములలోను బ్రాంచీలు కలవు. ప్రపంచమంతట ఏజన్సీలు ఏర్పాట్లు చేయబడినవి.

INVEST IN OUR 3-YEAR Cash Certificates

'ఆంధ్రనాయకులు ఏకంకావాలి'

రంగా జయంతిలో కూర్మయ్యగారి విజ్ఞప్తి

చెన్నపట్నం, నవంబరు 7. ఆంధ్రనాయకత్రయము పట్టాభి, ప్రకాశం, రంగాగారలు ఏకోన్ముఖముగా కలసి పనిచెయ్యవలెననియు, అప్పుడే మన దేశము బాగుపడగలదనియు మద్రాసు ప్రభుత్వ గ్రామోద్ధరణ మంత్రి గౌ॥ వేముల కూర్మయ్యగారు చెన్నపురి ఆంధ్రయువజనమండలి ఆధ్వర్యమున నేటి రాత్రి సౌందర్యమహలులో జరిగిన రంగా జయంతికి అధ్యక్షత వహించుచూ చెప్పిరి.

తాంబరపాకం సుబ్బరావునాయుడుగారు రంగాగారి సమాచారము చెప్పతిమ కల్లనే కావనియు, వారు ప్రొఫెసరుగా ఉన్నప్పుడే పెద్దవాడయ్యే పోకడలు కనిపెట్టితిమనియు చెప్పిరి.

గౌ॥ వేముల కూర్మయ్యగారు రంగాగారిని గూర్చి చెప్పుకోవలెనన్న చాలా చెప్పుకోవచ్చుననిరి. రంగాగారు విద్యాభ్యాసము ముగించి, ఉపాధ్యాయ వృత్తి చేసి, రాజకీయములలోకి దిగిననాటినుంచి యెంతో సేవచేసినారనిరి. మన నాయకులు వద్దంటూన్నా రైతు కాంగ్రెసు ఇత్యాది సంస్థలు స్థాపించి ధైర్యముగా పనిచేసి రైతురాజ్యమే స్వరాజ్యమని నిరూపించిరనిరి. దేశమునకు స్వాతంత్ర్యము వచ్చినది గాని, స్వరాజ్యమురాలేదు. స్వరాజ్య స్థాపనకు మన నాయకత్రయము పట్టాభి, ప్రకాశం, రంగాగారలు ఏకోన్ముఖులుగా కృషి చెయ్యవలెను. వారి జయంతులు జరపడం చాలా సంతోషం. రంగాగారు రైతుకూలీ ప్రజారాజ్యమన్న మాటవదలి 'ప్రజా' శబ్దంలోనే మిగతావారు ఇమిడి ఉన్నారు గాబట్టి ఆనివాదం వదలటం మంచిది. నిజంగా ఆచార్యత్వం వహించదగిన ది బ్రాహ్మణులు. రంగాగారికి ఆచార్యత్వం రావడం వారి విశేషం. కేంద్ర శాసనసభ, రాజ్యాంగపరిషత్తులలో సభ్యత్వం, రైతు ప్రతినిధిగా వారు చేస్తున్న సేవ, రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు వారు కావడం వారి తెలివితేటలను చెబుతున్నవి. వారు చెప్పిన ప్రకారం నడచుకొని ప్రజలు ప్రజారాజ్యాన్ని స్థాపించుకొని స్వేచ్ఛా పౌరులుగా విలసిల్లవలెనని మంత్రిగారు చెప్పిరి.

జలగం సుబ్రహ్మణ్యంనాయుడుగారు రంగాగారు ఆంధ్రరత్నమనిరి. రంగాగారు శతంజీవులై, ఆయుష్మంతులై విలసిల్లవలెననిరి. సత్రశాల వెంకట్రాం గారు వారి ఖ్యాతి ఖండ ఖండాంతరముల వెలసినదనిరి. రాధాకృష్ణగారు నాయకులన్న వారు తమ అభిప్రాయమే ప్రజాభిప్రాయ మనకుండా ప్రజానుభవములను బట్టి నేర్చుకొన వలెనని హెచ్చరించుచున్నామనిరి.

అధ్యక్షులు తమ ముగింపు ఉపన్యాసములో నాయకులు ప్రజాభిప్రాయానుసారమే నడచుకొను చుండవలెనియు, నాయకుల కొలువులు, జయంత్యుత్సవములు ప్రజల ఆనందోత్సాహాతిశయముల కొల్లడించుననియు, పట్టాభిగారి జయంతిని గూడా ప్రజలు ఇతోధికముగా జరిపి, మన నాయకుల గౌరవించుకొనవలెననిరి. రంగాగారు రైతుసేవలో కృతార్థులైనారు గనుక కూలీల సేవలో నిమగ్నము కావలెననిరి. పేదవానికి రాజ్యంవస్తేనే ప్రజా స్వామ్యమనియు, అప్పుడు కూర్మయ్య పాలించినా కృష్ణశాస్త్రి పాలించినా ఒక్కటేననిరి. ప్రజలు ప్రజారాజ్యమును స్థాపించుకొనవలెననిరి. డా॥ స్వామి అభివందనలతో సభ ముగిసెను.

'కులతత్వాలనుపదేళ్లపాటు కనీసం విస్మరించండి'

యువజనులకు శ్రీ కృష్ణశాస్త్రి హితవు

“తీవ్ర భారతజాతీ యోద్యమమును మానవోద్యమముగా మార్చిన మహాత్ముని, ప్రాచ్య ప్రతీచే సంస్కృతులు హృదయ స్పందనముల కంటివని ఉద్ఘోషించిన రవీంద్రుని కన్న భారతదేశమున నేడు స్వరాజ్యమువచ్చినను, జాతి, కుల ఛేదములు, పీడించి తుదకు నాశనము తేనున్నట్లు కనిపించుచున్నవనియు, ఏ రాజకీయములందు చూచినా, కాంగ్రెసులో చూచినా, సంఘసంస్కరణయందు చూచినా, కవులందు చూచినా ఈ విభేదము గోచరించుచున్నదనియు, దేశము శాంతి సౌభాగ్యములతో తులతూగవలెనన్న యువజనులు పదేండ్లపాటే కులభేదములను చదువులలోగాని, ఉపకార వేతనములందుగాని, పదవులలోగాని, పాటించరాదని దీక్ష పూనవలెనని తమ హితవచనమని శ్రీ చేవులపల్లి కృష్ణశాస్త్రిగారు ఆదివారము సౌందర్యమహలులో చెన్నపురి ఆంధ్ర యువజనమండలి వార్షికోపన్యాస మొసంగుచూ చెప్పిరి. శ్రీ ఇ. వెంకటేశంగారు అధ్యక్షత వహించిరి.

సమితి గౌరవాధ్యక్షులు కె. కృష్ణమూర్తిగారు స్వాగతమిచ్చిరి. కార్యదర్శి నివేదిక సమర్పించెను. కృష్ణశాస్త్రిగారు భారతజాతీయోద్యమ చరిత్రను, సంఘసంస్కరణోద్యమములను వివరించుచూ గాంధిగారికి అతి సన్నిహితులే వారినూత్రముల మరచి కులతత్వముల లేపుచుండుట శోచనీయమనిరి. కవులకు కులములేదనియు తుదకు వారిలోగూడా ఈ విభేదముపాటించుట అన్యాయమనిరి. జాతి మత కులభేదములు అంతరించిన గాని స్వరాజ్యము సార్థకముగాదనిరి.

అధ్యక్షులు కృష్ణశాస్త్రిగారితో ఏకీభవించుచూ నాయకులుజాతి, కులఅవధుల దాటి నడచునట్లు చూచుట ప్రజల విధి అనిరి. సంగీత, నాట్యప్రహసనములతో సభ ముగిసినది.

నైఋతి ఆఫ్రికాను దక్షిణాఫ్రికాలో ఉంచరాదు

ఇండియా, రష్యాల వైఖరి

పారిస్, నవంబర్ 8: మొదటిప్రపంచ యుద్ధానికి పూర్వం జర్మనీ వలస రాజ్యంగా ఉండి దాదాపు 30 సం॥ల నుండి దక్షిణాఫ్రికా యూనియన్ ధర్మకర్తృత్వంకింద ఉన్న నైఋతి ఆఫ్రికా భవిష్యత్తుపై ఈ వేళ ఐక్యరాజ్య సమితి ధర్మకర్తృత్వసంఘం చర్చను ప్రారంభిస్తుంది. నైఋతి ఆఫ్రికాను తనలో కలిపివేసుకొనుటకు అనుమతించుమని దక్షిణాఫ్రికా కోరేదు చేయగల ప్రతిపాదనను ఇండియా రష్యాలు ప్రతిఘటించగలవని తెలుస్తున్నది. రష్యా, పోలండ్, యుక్రేన్‌లు నైఋతి ఆఫ్రికాకు పూర్తి స్వాతంత్ర్యమే ఇవ్వవలెనని వాదించగలవనీ, అది సాధ్యపడకపోతే, ఆదేశాన్ని ఐక్యరాజ్యసమితి ధర్మకర్తృత్వంకిందఉంచవలెనని వాదించుననీ తెలుస్తున్నది.

ఇంతకుముందు జరిగిన ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశాలు రెండింటిలోనూ నైఋతి ఆఫ్రికా ధర్మకర్తృత్వాన్ని సమితికి అప్పగించవలెనని దక్షిణాఫ్రికా కోరబడి ఉన్నది. నైఋతిఆఫ్రికా పరిపాలనపై దక్షిణాఫ్రికా సమితికి సమర్పించిన నివేదికను ఒక పరిశీలన సంఘం పరిశీలించి తన అభిప్రాయమును ఈ వేళ సమావేశంలో ధర్మకర్తృత్వ సంఘానికి నివేదించును. ఈ పరిశీలనసంఘ నివేదికలో ఈ కింది ప్రధానాంశాలున్నవి: (1) నైఋతి ఆఫ్రికాలోని ఆదిమవాసులకు వోటింగు హక్కుగానీ, ఉద్యోగార్హతకానీ, ప్రభుత్వ సంస్థలలో ప్రాతినిధ్యంకానీ లేవు. (2) తమ ధర్మకర్తృత్వం కింద నైఋతి ఆఫ్రికా అభివృద్ధి పొందినట్లు దక్షిణాఫ్రికా చెప్పినది. ఆ అభివృద్ధి కార్యక్రమంలో ఆదిమ వాసులు ఎట్టిపాత్రను గ్రహించిరో దక్షిణాఫ్రికా నివేదికవలన తెలియటం లేదు. (3) జాతులను వేరుచేసే మార్గమే కంగా ఉంచేపద్ధతిని మేము ఆమోదించము. ఆ విధంగా వెలివేసి ఉంచటానికి ఎటువంటి కారణాలను కనపరచినప్పటికీ, ఆపద్ధతిని పూర్తిగా నిర్మూలించుటకు తగిన చర్యలు అవసరంగా తీసుకోవలసి ఉన్నది.

రష్యన్ విప్లవ వార్షికోత్సవములు

బెల్గ్రేడ్, నవంబరు 7 : యూగోస్లావ్ కమ్యూనిస్టులు నేడు రష్యన్ విప్లవోత్సవమును జరిపిరి. యూగోస్లావియాకూ, రష్యాకు ఇటీవలవచ్చిన తగాదాల ప్రసక్తిని వారెక్కడా ఎత్తకుండా మసులుకొన్నారు. నేడు సోవియెట్ రాయబారభవనంలో ఒక పెద్దసభ జరిగినది. ఈ సభకు మార్షల్ టిటో హాజరుకాలేదు.

రుమేనియాలో

రాజధానియైన బుఖారెస్టులో నేడు రష్యన్ విప్లవోత్సవములు జరిగినవి. రుమేనియా ఎంతవరకు రష్యన్ పద్ధతుల ననుసరించగలిగినదో ఈ సందర్భములో మంత్రులు, ఇతరనాయకులు ప్రజలకు వివరించిరి.

బెర్లిన్‌లో

బెర్లిన్‌లోని సోవియెట్ సెక్టర్‌లో రష్యన్ విప్లవోత్సవములు జరిగిన సందర్భములో ప్రసంగించిన వక్తలు “బెర్లిన్ నగరం యావత్తూ ఈ ఉత్సవములను జరిపే రోజు త్వరలో వస్తుంది.” అనే అభిప్రాయమును ప్రకటించిరి.

న్యూఢిల్లీలో

ఇండియాలోని రష్యన్ రాయబారి నేడు న్యూఢిల్లీలోని తిరువాన్కూరు భవనములో రష్యన్ విప్లవోత్సవ సభ జరిపినప్పుడు గవర్నరు జనరల్ రాజగోపాలాచారి, ప్రధాని పండిట్ నెహ్రూ మున్నగు ప్రముఖులు హాజరయిరి.

గుంటూరుజిల్లా పత్రికా రచయితలసభ యీనెల 7 న కాక 14 న నిడుబ్రోలులో జరుగునని జి. వి. పున్నయ్యశాస్త్రిగారు వ్రాసిరి.

దేశంలో పారిశ్రామిక అభివృద్ధి ఆవశ్యకత

నిర్వాహకులకు పరిశ్రమల మంత్రి హితవు

(స్వకీయవిలేఖరి)

గుంటూరు, నవంబరు 6: పరిశ్రమల మంత్రి శ్రీ హాలహర్వి సీతారామ రెడ్డిగారు నిన్న నంబూరులో హేమలతా బట్టల మిల్లుకు శంకుస్థాపన చేయుచు, మొత్తం మీద భారతదేశంలోను, ముఖ్యంగాఆంధ్ర రాష్ట్రంలోనూ పారిశ్రామికాభివృద్ధి ఆవశ్యకతను, పరిశ్రమల సక్రమ నిర్వాహణోపాయములను వివరించిరి.

మంత్రిగారు నిన్న పొద్దున తాడేపల్లి వచ్చిరి. స్టేషన్‌వద్ద గుంటూరుజిల్లా అధికారులు, కాపసభ్యులు కాంగ్రెసు పెద్దలు వారికి స్వాగతమిచ్చిరి.

రెడ్డిగారు మొదట “ఈస్టుకోస్టు ఫుడ్ ప్రాడక్ట్స్ కంపెనీ”సందర్శించిరి. అక్కడ వ్యవస్థాపకుడు లక్ష్మీనారాయణరావు మద్ది సుదర్శనంగార్లు మంత్రిగారికి స్వాగత మిచ్చి యిప్పటివరకు జరిగిన పనివివరించిరి. పిమ్మట మంత్రిగారు ఆసోసియేటెడ్ కృష్ణా సిమెంటు కంపెనీ సందర్శించిరి. సంస్థ మేనేజరు సిమెంటు యేవిధముగా తయారగుచున్నది ఆయంత్రాగారను, పని వారికై నిర్మింపబడిన వసతిగృహములను మంత్రిగారికి చూపిరి.

అచ్చటినుండి రెడ్డిగారు నంబూరువెళ్లిరి. బట్టలమిల్లుకు శంకుస్థాపన జరిపిరి.

మద్ది సుదర్శనంగారు రెడ్డిగారికి, జిల్లా కలెక్టరుగారికి పూలదండలు వేసిరి. నమ్మాళ్వార్ గారు ప్రార్థనచేసిరి. మేనేజింగ్ యేజంటు గుంటూరు నరసింహారావుగారు ఇటువంటి కంపెని ఉత్తర సర్కారులలో ఇది ఒకటే అనియు, రాయలసీమలో ఇటువంటిది ఒకటి గలదని, ప్రభుత్వం తగు సహాయం చేయవలెనని కోరిరి.

కంపెని తరఫున సుదర్శనంగారు మంత్రిగారికి స్వాగతపత్రం సమర్పించిరి.

సీతారామరెడ్డిగారి ఉపన్యాసం

సీతారామరెడ్డిగారు తనకు యీ అవకాశమిచ్చినందుకు కృతజ్ఞత తెల్పుచు మేనేజింగ్ యేజంట్లు, కంపెని అభివృద్ధిలోకి వచ్చువరకు కమిషన్ తీసుకొనకుండుట చాల మంచిదనిరి. వాటాదార్ల పురోభివృద్ధికి వారు పనిచేసిన కంపెనీ తప్పక అభివృద్ధిలోకి వచ్చుననిరి. ఇటువంటి మిల్లులు మన ఆంధ్రదేశములో ఎన్నో కావలెనని, ప్రస్తుతం రాయలసీమలోను, గుంటూరులోమాత్రమే యేర్పడినవని, బట్టలు మరో దేశములో కరువుగా నున్నప్పుడు, ఉత్పత్తి ఎక్కువ కావలెననిరి. హిందూదేశమే సాంకేతికముగా వెనుకబడి యున్నదనిన అందులో ఆంధ్రదేశము మరింత వెనుకబడి యున్నదనుటలో సందేహము లేదనిరి.

బట్టలమిల్లు స్థాపించుటవల్ల చేనేత వారికి దెబ్బయని మంగళగిరిలో చేనేత సంఘంవారు తమకు ఒక మహజర్ అర్పించినారని, చేనేతవారికి అట్టిభయము అనవసరమనీ, ఇచ్చట మిల్లును స్థాపించుటవల్ల వారికి నూలు చాల తక్కువధరలో దొరకునని, అందువల్ల వారు నేసేగుడ్డలు ఇంకా తక్కువధరలకు అమ్మి సుఖజీవనం చేయవచ్చుననిరి.

ఈ మిల్లు స్థాపించిన డైరెక్టర్లు కార్మికులకు అన్ని సౌఖ్యములు కల్పించి సమ్మెలకు ఆస్పదము యివ్వగూడదనిరి.

ఈ మిల్లు త్వరలో తయారై, ఆంధ్రదేశ పారిశ్రామికాభివృద్ధికి తోడ్పడునని ఆశించుచు, ప్రభుత్వంవారు కావలసిన సహాయం చేస్తారని మేడూరు నాగేశ్వరరావు (ఎం. ఎల్. ఏ.) గారు మాట్లాడినమీదట వి. సీతారామయ్యగారు వందనములతో కార్యక్రమము ముగిసెను.

గుంటూరు కార్యక్రమం

అచ్చటినుండి సీతారామరెడ్డిగారు గుంటూరు వచ్చిరి. మధ్యాహ్నం జిల్లా ఉద్యోగస్తులతోను, కాంగ్రెసు సభ్యులతోను సంభాషించిరి.

సాయంకాలము బియ్యపుమిల్లుల వర్తక సంఘం భారతవాణిజ్య సంఘంవారలు రెడ్డిగారికి వినతిపత్రములు సమర్పించిరి. తెల్లాకుల జాలయ్యగారు, బియ్యపుమిల్లుల వారి సంఘంతరఫున, మంత్రిగారిని పుష్పమాలాలంకృతులచేసి, వినతిపత్రం చదివిరి. వాణిజ్య సంఘంతరఫున మద్ది సుదర్శనం గారు ఒక నివేదిక చదివారు. మంత్రిగారు ఈ రెండు వినతిపత్రములలోని విషయములను పరిశీలించి పిమ్మటతగు సహాయం చేసెదమనిరి. జాలయ్యగారి వందనము లర్పించిరి. తేనీటివిందుకూడ జరిగెను.

శ్రీ కృష్ణాశ్రమ వార్షికోత్సవం

పిమ్మట మంత్రిగారు శ్రీకృష్ణాశ్రమము వార్షికోత్సవమున పాల్గొనిరి. మద్ది సుదర్శనంగారు ఆశ్రమం శాఖలను చూపిరి. హరిజన విద్యార్థుల ప్రార్థన తరువాత ఆశ్రమంతరఫున సుదర్శనంగారు, మంత్రిగారికి పూలదండలు వేసిరి.

దేశభక్త కొండా వెంకటప్పయ్యపంతులుగారు, రెడ్డిగారికి తమకుగల పరిచయమును తెలిపిరి. గాంధీజీ నిర్మాణ కార్యక్రమములో పల్గొన్న తను స్నేహితులు మద్ది వెంకటరంగయ్యగారు దివంగతులగుట తమకు మిక్కిలి విషాదము కలిగించినదనిరి. హరిజనోద్ధరణమునకు చేయూత నొసగు ఈ ఆశ్రమమునకు కాంగ్రెసుప్రభుత్వం సర్వవిధములా తోడ్పడవలెనని, పారిశ్రామిక మంత్రి అన్నివిధముల ,సహాయంచేయవలెనని ప్రజలుకూడా భూరివిరాళములు యిచ్చి తోడ్పడవలెనని కోరిరి.

నమ్మాళ్వార్ గారు ఆశ్రమ-వార్షిక నివేదిక చదివిరి. గుంటూరునరసింహారావుగారు, ఈ ఆశ్రమమునకు అన్ని విధముల సహాయం చేయవలెననిరి. సీతారామరెడ్డిగారు దేశభక్తునికి నమస్కారములు తెలియజేయుచు వారి దీవనలే తమకు అవసరమనిరి. మద్ది వెంకటరంగయ్యగారు జీవించియుండగా, ఈ ఆశ్రమం విషయం తమకు తెలియకపోయెనని, ఈ సంస్థకు తాము తప్పక సహాయం చేసెదమనిరి. ఇచ్చట తయారైన వస్తువులు ఇతర వస్తువులకంటె బాగుగా నుండి ప్రజలను ఆకర్షించవలెననిరి హరిజన విద్యార్థులు ఈ సంస్థకు పేరుప్రతిష్ఠలు తెచ్చి, ఈ వృత్తి విద్యను ఇతరగ్రామములలో ప్రవేశపెట్టవలెనని కోరిరి

మద్రాసు రేడియో

(నవంబరు 11 గురువారం)

మదరాసు. 2:

7 గ. స్వాగతం. 7-10. తె. వార్తలు. 7-30. టి ఎస్. బాలసుబ్రహ్మణ్యం, పాట. 8. ఇ. వార్తలు. 8-30. జి. శ్రీనివాసన్, పిడిలు. 12 30. హైస్కూళ్లకు అరవం. 1. మహిళా మండలి. కస్తూరిబా గాంధిగూర్చి ప్రసంగం. బెంగాలీ సాహిత్యంగూర్చి ప్రసంగం.

4-0 ప్రాథమిక పాఠశాలలకు అరవం. 4-30 ఇ. వాయిద్యం. 5-30 చాలిపత్తి సూర్యనారాయణగారి నాగస్వరం. 6-0 ఇ. వార్తలు. 6-30 గ్రామస్థుల కార్యక్రమం. ఎంకిపాట వ్యాఖ్యానం. ధర్మచక్రం బుర్రకథ, ప్రయాగపార్టీ. రచన గరిమెళ్ల సత్యనారాయణగారు. కబుర్లు. 7-15 తె॥ వార్తలు, 7-30 'గొల్లభామ' రికార్డులు, 7-45 రాష్ట్రపరిపాలనా విశేషాలు, 8 కర్నాటక జానపదగీతాలు,8-15 వి. దొరస్వామయ్యంగారిపాట, 9. ఇం॥ వార్తలు, 9-15 ఫిల్మురివ్యూ, 9-30 జావళి కరాయి, కమల 9-40 ఎం. ఎం. ముత్తు పాట. ఇతర వేళలందు ఫిల్ముల రికార్డులు.



Anglo-Swiss Tiny Ladies' Wrist Watch

కోరినవారికి సచిత్రమగు క్యాటలాగు ఉచితము

Anglo-Swiss WATCH CO. 6-7 Dalhousie Square, Calcutta AT/3



ఇది తులం రు 60-0-0 లకు అమ్మినా చౌకయే.

“మహాశక్తిదాత యొక్క అద్భుతములు, కాంగ్రెసు సిఫార్సులు.

“బాధితులెల్లరకు ఈ ఔషధమును సిఫార్సు చేయవలసినదిగా మా పాఠకులనెల్లను కోరుచున్నాము.” కాంగ్రెస్, ఢిల్లీ.

గమనిక:-ఇచ్చట ప్రచురించబడిన యోగ్యతాపత్రముల అసలు ప్రతులను, షాజహాన్‌పూర్ లోని మా ప్రధాన కార్యాలయములో ఎప్పుడైనను తనిఖీ చేసికొనవచ్చును.

వైద్యభూషణ పండిత తారాదత్తు శర్మ, హెచ్. హెచ్. బహావల్‌పూర్ నవాబుగారి మామగారైన ఖలీ ఫాహాయత్ మహమద్‌ఖాన్ గార్ల బహు ప్రయత్నములవల్ల కాలాటి పర్వతశ్రేణికి చెందిన మహాత్మా రత్నగిరిగారి ఈ అమృతరసాయనము. మిక్కిలి ముదుసలియైన ఒక గొల్లవానికి యేరీతిగా పునర్యౌవనప్రాప్తికి కారణభూతమైనది పత్రికా పాఠకులకు సువిదితము.

మేమే కాకుండా, ఈ ఔషధమును తయారుచేసి వాడిన ఇతరులుగూడ జీవితాశ వదలిన రోగికి దీని యిచ్చినచో రెండు రోజులలో ఆరోగ్య, ఆరోగ్యబల సంపన్నుడు కాగలడని ఏకగ్రీవముగ నంగీకరించిన విషయము. ఒకవారం రోజులలో ముఖవికాసము గులాబిరంగు దాల్చును. 3 వారములలో దేహస్థితియంతయు ఆశ్చర్యకరమగు పరిణామమందును. ఒక మండలము తరువాత రోగి పూర్ణారోగ్యవంతుడగుటయే కాకుండ కొన్నిసేర్ల తూకముగూడ పెరుగగలడు. ఇది వీర్యనష్టము, స్వప్నస్ఖలనము, రక్తహైన్యము, పుంస్త్వహీనత, ఆకలిలేమి, దగ్గు, జలుబు, బొమ్మపడిసెము, లివర్ స్ప్లీన్,వ్యాధులు, అతిమూత్రము మున్నగు సకల పుంసవ్యాధులకు, హ్యాకోరియావంటి స్త్రీ వ్యాధులకు ప్రత్యేక ప్రసిద్ధౌషధము. దీనిని సేవించినచో మధుర యౌవనము, దీర్ఘాయువు తప్పక కలుగును.

భారతీయౌషధములందు పోయిన నమ్మకమును చిరిగి ఈ మహాశక్తిదాత కలిగించినదని మద్రాసు, జిల్లా, పెరియార్ వాంమూష రింపెంటెంటు అయిన పి. ఆర్. బె. ఎస్. ఏ ఎం. బి. ఎస్. ఇ గారు వ్రాయుచున్నారు. 12 పౌనుల తూకము హెచ్చినదనీ, ఆరోగ్యము తనను, మిత్రులుగూడ గుర్తుపట్టజాలనంత అద్భుతముగా దాగుపడినదనీ మలయాళోని నోవాస్కాటియానుండి కె. బి. కుమారన్‌గారు వ్రాయుచున్నారు రంగూనులోని కె కె దత్తాగారు, చాలకాలముగా బాధించుచున్న మూలశంక వ్యాధిపోయి 8 పౌనుల తూకము పెరిగితిననియు, 10 ఏళ్ళకు పూర్వముకంటె యిప్పుడు తన యారోగ్యము చాల బాగున్నదనియు వ్రాసిరి. భోపాలులోని మెసర్సు రాబర్టు దాల్మతంద్, ఈ ఔషధము మృత్యుపునోట నున్నవారిని బ్రతికించినదని వ్రాసిరి. గౌతానాలోని డాక్టర్ రామేశ్వర దయాళ్ వైద్యగారు, ఈ మందు ఎప్పుడూ వృధాకాలేదనియు, 380 మంది రోగులకు పనిచేసినదనియు చెప్పుచున్నారు.

బారిల్లీలోని ఆర్. ఎస్. గారు, దీనివల్ల అతిమూత్రవ్యాధి శాంతించినదనియు, తానిప్పుడు 20 ఏళ్ళ యువకునివలె నుంటిననియు నుడువుచున్నారు. ఆఫ్రికాలోని ఆర్. ఎస్. నందర్ గారు ప్రపంచకములో దీనికి సాటియైన మందే లేదనుచున్నారు.

కాశ్మీర్ మాజీగవర్నరు కె బి. సిహెబ్ కూసిమహమ్మద్, కలింపురి సంస్థాన్, రాజా బహదూర్, నాలర్‌రాజ కార్యదర్శి, సింహళములోని పురంపాలంగారు, మైసూరు సంస్థానపు ఎం క్రిష్ణస్వామిగారు, గుంటూరుజిల్లా కోర్టులోని కె గోపాలకృష్ణారావు, దూలాలోని డా. అవినాశచంద్ర చక్రవర్తిగారు, దారిసార్‌లోని నలినీకాంత ఆయుర్వేద ఆచార్యగారు, దక్కాలోని లేడీ డాక్టరు ఏలీలా సుందరీదేవి మున్నగు అనేకమంది ప్రఖ్యాతపురుషులు మహాశక్తిదాతను విశేషముగా పొగడియున్నారు.

దీనిపేరు, ప్రక్రియావిధానము, అసలు మూత్రము అన్నీకూడా మా పేర భారత ప్రభుత్వమువారిచే రిజిష్టరు చేయబడినవి.

పాఠకులెల్లరు, సందేహాలన్నీ వదలి, పూర్తి విశ్వాసముతో, మహాశక్తిదాతను మండలము రోజులు సేవించవలసినదిగా సలహానిచ్చుచున్నాము. మందు ఈక్రిందివిధముగా తయారైనది:—

20 తులాల అచ్చు ఉక్కురవ్వల (పొడి) ఒక తులము శుద్ధమైన తెల్లపాషాణము 1½ మాష భీమసేనికపూరు, ఘృతకుమారి రసముతో బాగుగా నూరి, దానిని 5 సేర్ల, అవుపిడకలతో పుటము పెట్టుడు. మళ్ళి దానిని 1 తులము హార్తల్ వర్కి, 1½ మాష-భీమ సేనికపూర్‌తో కలిపి నూరి పై విధముగా చేయుడు మూడవసారి దీనిని 1 తులము శుద్ధ పాదరసముతోను, 1½ మాష - భీమసేని కపూర్‌తోను కలిపి నూరుము నాలుగవసారి, ఒక తులము అప్పమైన ఆమ్లసర్ గంధకము, 1½ మాషకపూర్ భీమసేని కలిపి పై రీతిగా చేయుడు. ఆ తరువాత అప్పై ప్రతి ప్రక్రియ నాల్గు పర్యాయములుగా మొత్తము 16 పుటములు పెట్టుడు. దీనికి తరువాత అంత తూకముగల ఎండిన “ఇంద్ర-బాధు”తో కలిపి, ఈ మొత్తమునంతను యినుపపెనముపై వేసి పుటముపెట్టుడు. అ తరువాత ఇంద్ర బాదు బూడిదనంతను ఊదివేసి, మిగిలిన దానిని చక్కని పొడిచేసి, దానిని 4 నెలలు భూమిలో పాతిపెట్టినచో అప్పుడు ఉపయోగయోగ్యమగు ఔషధముగా తయారుకాగలదు. ప్రొద్దున, సాయంత్రము. సలహాను బట్టి ½ రతి, ½ రతి చొప్పున 40 రోజులు సేవించినచో మీ మార్పుకు మీరే ఆశ్చర్యపడిపోతారు. ఇంకా ఇతర వివరాలు కావలసినచో 0-1-6 తపాలా బిళ్ళతో కవరును పంపవలెను. మీరు యీ ఔషధమును స్వయముగ తయారుచేయజాలనిచో, 40 రోజులకు సరిపోవు మందుకు, అనగా 80 మోతాదులకు వ్రాయవచ్చును. వెల రు. 7/- (పోస్టేజి, ప్యాకింగు ఖర్చులతో సహా). విదేశాలనుండి వచ్చే ఆర్డరులతో పాటు, 12 షిల్లింగులు, మనియార్డరు లేక పోస్టలు ఆర్డరుద్వారా పంపవలెను.

The Manager,
Shyam Chakra Karyalaya (Regd).
No. 407, Cawnpore (U. P.)
H. O Shahjahanpur.

Our Agents —
1 Mr Raghubir Singh, Sri Guru Nanak Aushadhalaya, Dashasmed Ghat, Benares City
2 Pt. Nathu Ram Sharma, Maharishi Ayurvedic Karyalaya, Khan Baoli, Delh
3 Mr- Mr- C- J- Madapatt Roman Catholic Church, Pappinisseri, (P O), N Malabar (S I
4 Nagpur R- Srinivasa Iyer, Sri Gopala Krishan Stores, 44, Mutt St- Kumbakonam

జగద్విఖ్యాతమైన ఈ ఔషధపు నకళ్ళను చూచి మోసపోకుడు.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press.
No. 7, Thambu Chetty Street, G.T. Madras.